ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

ఘంటా చుట్టలు
శ్రేష్ఠమైన వి.
ఎందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జీర్ణశక్తికి తోడ్పడును.
Depot N.H.R. Nagar 4Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ, గౌలిగూడ, హైదరాబాద్ (A. P.)

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122968

సంపుటి 13 :: సంచిక 280 | విజయవాడ, ఏప్రిల్ 23, 1973 సోమవారం | 6 పేజీలు :: 16 పైసలు

పాకిస్తాన్ ధోరణిపట్ల బంగ్లాదేశ్ పత్రికల నిశిత విమర్శ

ఢిల్లీ, ఢాకాల సంయుక్త ప్రకటన లక్ష్యాన్ని రావల్పిండి శంకిస్తున్నట్టు ఆరోపణ

కాంగ్రెసు-కమ్యూనిస్టు పార్టీలమధ్య సహకారం

ప్రస్తుత విధానంలో మార్పు వుండబోదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— కాంగ్రెసు పార్టీ లక్ష్యాలకు, విధానాలకు అనుగుణంగా ఉభయులకు ప్రయోజనకరంగా వుండే సందర్భాలలో భారత కమ్యూనిస్టు పార్టీతో పరిమితంగా సర్దుబాట్లు, సహకారం వుండాలన్న పార్టీ ప్రస్తుత వైఖరిని మార్చుకొనాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం సంకల్పించడంలేదు.

రెండు పార్టీలకలసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన కేరళలో మినహా మిగతా రాష్ట్రాలలో రెండు పార్టీల మధ్య పూర్తి అవగాహన లేదని అభిజ్ఞవర్గాలవాడు చెబుతున్నారు.

కొన్ని సందర్భాలలో స్థానిక సమస్యలపై రెండు పార్టీలమధ్య తీవ్రవిభేదాలు ప్రస్ఫుటమైనాయి.

బంకా నియోజక వర్గంలో కాంగ్రెసు ఓటమికి దారితీసిన కారణాలపై కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మకు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రావాసిన లేఖ గురించి వ్యాఖ్యానించవలసిందిగా కోరగా ఆ వర్గాలవాడు పై విధంగా వివరించాడు.

బంకా నియోజకవర్గంలో కాంగ్రెసు ఓటమికి కాంగ్రెసు, సి. పి. ఐ. సంబంధాలలో ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండే అవలంబించిన విధానాలు కొంత వరకు కారణమని శ్రీ మిశ్రా చెప్పినట్టు తెలుస్తున్నది.

ఈ రెండు పార్టీల సంబంధాలు భవిష్యత్తులో ఏ మాత్రం దెబ్బతిన్నా అది రాష్ట్రంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు తోడ్పడగలదని కూడా శ్రీ మిశ్రా చెప్పినట్టు తెలుస్తున్నది. అయితే శ్రీ మిశ్రా లేఖలోని అంశాలను వెల్లడించడానికి డాక్టర్ శర్మ నిరాకరించాడు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ డివిజనల్ మహాసభలో పాల్గొనడానికి డాక్టర్ శర్మ గోరఖ్‌పూర్ వెళ్ళిన సందర్భంలో బంకా ఎన్నికల ఫలితాల గురించి బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కేదార్ పాండేతో చర్చలు జరపగలరని అనుకుంటున్నాడు.

బంకా నియోజకవర్గంలో కాంగ్రెసు ఓటమికి దారితీసిన కారణాలపై దర్యాప్తు జరపాలని డాక్టర్ శర్మ ఎట్టి నిర్ణయం గైకొనలేదు. ఆ ప్రాంతాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శులు ఇద్దరు లోగడ సందర్శించారని, అందువల్ల అక్కడ జరుగుతున్నవంపు జరల గురించి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి తెలియకపోలేదని అనుకుంటున్నారు.

బంకా ఎన్నిక ఫలితాన్ని గురించి తాను ఆందోళన చెందడం లేదని డాక్టర్ శర్మ చెప్పారు. ఉపఎన్నికలు ఎప్పుడూ అధికార పక్షానికి అనుకూలంగా వుండవని ఆయన అన్నాడు. తూర్పు రాష్ట్రాలలో ఇటీవల జరిగిన మూడు అసెంబ్లీ ఉప ఎన్నికలలో, ఒక లోకసభ ఉప ఎన్నికలో కాంగ్రెసు పార్టీ గెలుపొందినదని ఆయన చెప్పాడు.

బంకా నియోజకవర్గం ఎన్నిక విషయంలో సర్దుబాట్లు గురించి కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీల మధ్య చర్చలు జరిగాయా, అని ప్రశ్నించగా రాష్ట్ర స్థాయిలో జరిగాయని. అయితే ఒప్పందం కుదిరలేదని డాక్టర్ శర్మ చెప్పారు.

1971లోకసభ ఎన్నికలలో తమ అభ్యర్థి గెలిచినందువల్ల తిరిగి పోటీ చేయాలని కాంగ్రెసు పార్టీ పట్టుబట్టినదని. అయితే తమ అభ్యర్థి గెలవడానికి హెచ్చు అవకాశాలుకలవని కమ్యూనిస్టుపార్టీ వాదించినదని ఆయన చెప్పాడు.

అధికారుల మధ్య చర్చల సూచనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 — పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విడుదల సమస్యపై ఇండో-బంగ్లాదేశ్‌లు సంయుక్త ప్రకటనలో చేసిన సూచనలపై వివరణలకు అధికారస్థాయిలో చర్చలు జరపాలన్న పాకిస్తాన్ ప్రతిపాదనను ఇండియా పరిశీలిస్తున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వ ప్రకటన ఏదో ఒక దుశ్చర్యకు ఒడిగట్టడానికి కాలహరణం కోసం ప్రయత్నిస్తున్నట్టు స్పష్టమౌతున్నదని ఢాకా పత్రిక నిశితంగా విమర్శించింది.

ఇండియా, బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై కొన్ని వివరణలకు అధికార స్థాయి చర్చలు జరగాలన్న పాకిస్తాన్ సూచనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు, పౌరులకు సంబంధించిన అంశాలపై ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో కొన్ని సూచనలు చేశాడు.

అయితే, ఈ ప్రకటనలోని కొన్నిఅంశాలపై వివరణలు కావాలని. అందుకు అధికార స్థాయి చర్చలు జరగాలని పాకిస్తాన్ కోరింది. ఈ సూచనను భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు అధికారవర్గాలవాడు తెలియజేశాడు.

బంగ్లాదేశ్ మౌనం

ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై పాకిస్తాన్ ప్రభుత్వంచేసిన ప్రకటన గురించి ఢాకాలో అధికారిక్యా ఎట్టి వ్యాఖ్యానం వెలువడలేదు.

పాకిస్తాన్ ప్రకటన పూర్తిపాఠం ఇంకా అందలేదని, దాన్ని పూర్తిగా పరిశీలించిన తర్వాతగాని తాము ఎట్టి వ్యాఖ్య చేయకూడదని ఢాకాలో అధికారులు చెప్పారు.

ఉపఖండంలో దాసత్వ పరిస్థితి ఆమోదించడానికి పాకిస్తాన్ ఇప్పటికీ నిరాకరిస్తున్నదని పాత్రిక పేర్కొన్నాడు. ఉపఖండంలో సాధారణ పరిస్థితి నెలకొనడానికి, అపరిష్కృత సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి పాకిస్తాన్ వైఖరి అవరోధంగావున్నదని ఢాకా ఉద్యోగులు చెబుతున్నారు.

ఢాకా పత్రిక విమర్శ

ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై బంగ్లాదేశ్ అధికారిక్యా ఎట్టి వ్యాఖ్య చేయలేదు కాని, ఢాకా పత్రికలు మాత్రం ఆ ప్రకటనను నిశితంగా విమర్శించాయి.

ఢాకానుంచి వెలువడే ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "పీపుల్" తన సంపాదకీయంలో ఇలా పేర్కొన్నది:

"పాకిస్తాన్ ఎదో ఒక దుశ్చర్యకు ఒడిగట్టడానికి కాలహరణం కోసం యత్నిస్తున్నట్టు తగినంత రుజువు వుంది."

ఇండో-బంగ్లాదేశ్ శాంతి ప్రతిపాదనలకు తన అనుకూల్యాన్ని తెలియచేయడానికి బదులు ఈ ప్రకటన లక్ష్యాన్ని గురించి ప్రశ్నించడం విడ్డూరమని ఆ పత్రిక విమర్శించింది.

బంగ్లాదేశ్ వైఖరిపై వారపత్రిక విమర్శ

యుద్ధఖైదీల సమస్య పరిష్కారానికి చర్చలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య మాత్రమే జరగాలని ఢాకా వారపత్రిక "ది హాలిడే" పేర్కొన్నది.

ఇండియా వ్యతిరేకతను ఎప్పుడూ వ్యక్తంచేసే ఈ పత్రిక పాకిస్తాన్ యుద్ధ ఖైదీలను ఇండియా భారంగా భావిస్తే, వారిని బంగ్లాదేశ్ పంపాలని ఆ పత్రిక సూచించింది.

బంగ్లాదేశ్ ప్రభుత్వం తన సిద్ధాంతాల విషయంలో రాజీపడి ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనలో ఆ సూచన చేసినదని ఆ పత్రిక ఆరోపించింది.

బంగ్లాదేశ్ సిద్ధాంతాలను ఇండియాకు అనుగుణంగా మార్చుకొనగలిగితే, మన జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా మరికొంత మార్చుకొనవచ్చునని ఆ పత్రిక పేర్కొన్నది.

ముందుగా తమను పాకిస్తాన్ గుర్తించాలన్న బంగ్లాదేశ్ ముందు వరతును ఇండియా ఆకాంక్షలకు అనుగుణంగా సవరించుకొన్నదని ఆ పత్రిక పేర్కొన్నది.

ఇండియా సూచనపైననే యుద్ధనేరాలకు విచారణ జరపవలసిన ఖైదీల సంఖ్యను 195 కు తగ్గించినదని ఆ పత్రిక తెలియజేసింది.

విచారణకు యుద్ధ నేరాలపై కొన్నివేల మందిని విచారించవలసి వున్నదని ఆ పత్రిక తెలియజేసింది.

సంయుక్త ప్రకటనకు దారితీసిన హక్సర్ ప్రతినిధివర్గం ఈ కింది రెండు లక్ష్యాలను సాధించినదని ఆ పత్రిక పేర్కొన్నది: 1. పాకిస్తాన్ ఖైదీల విడుదలలో అనవసర జాప్యానికి బంగ్లాదేశ్‌ను బలవంతుగా చేయడం. 2. యుద్ధ ఖైదీల సమస్యపై విదేశాలలో జరుగుతున్న ప్రచారాన్ని అరికట్టడానికి సాధ్యమైనంత త్వరలో యుద్ధ ఖైదీల విడుదలకు ఒక పథకాన్ని బంగ్లాదేశ్ ఆమోదించేటట్టు చేయడం.

ఇజ్వెస్తియా ప్రశంస

మాస్కో, ఏప్రిల్ 22 — యుద్ధఖైదీల తరలింపుపై ఇండో-బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటన మానవతా సమస్యలకు పరిష్కార మార్గమని సోవియెట్ పత్రిక ఇజ్వెస్తియా ప్రశంసించింది.

దక్షిణ ఆసియాలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు ఆ సంయుక్త ప్రకటనలో కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేసినట్టు ఆ పత్రిక పేర్కొన్నది.

రెండు మిత్రదేశాలు గైకొన్న చొరవ ఫలితంగా పాకిస్తాన్‌లో చర్చలకు అవకాశం లభించినదని ఇజ్వెస్తియా పేర్కొన్నది.

పటపగలు దోపిడి

అసన్‌సోల్, ఏప్రిల్ 22— లామ్‌డోహా పోలీసుస్టేషన్ అధీనంలో వున్న ఒక ప్రదేశంలో బొగ్గు కంపెనీకి చెందిన ఒక క్యాష్ వ్యాన్‌నుంచి పట్టపగలు 40 వేల రూపాయలను దోపిడీచేసినట్టు తెలుస్తున్నది.

ఢాకా జిల్లాలో మరొక తుపాను

ముగ్గురి దుర్మరణం

ఢాకా, ఏప్రిల్ 22— ఢాకా జిల్లాలో గత మంగళవారంనాటి పెనుతుపానులో మరణించిన వారి సంఖ్య ఇంకా తేలకుండానే, విన్న మరొక తుపాను సంభవించింది.

మంగళవారంనాటి తుపానులో మృతుల సంఖ్య 301 అయినట్టు బంగ్లాదేశ్ వార్తా సంస్థ వెల్లడించింది.

తుపానుదెబ్బ సిల్హెట్ జిల్లాకు కూడా తగిలిందని. ఆ జిల్లాలో 11 మంది మరణించడం, వందమందికి గాయాలు తగలడం, ఆరువందల ఇళ్ళు ధ్వంసం కావడం జరిగిందని బంగ్లాదేశ్ వ్యవసాయమంత్రి అబ్దుస్ సమద్ చెప్పాడు.

నూరుల్ అమీన్‌తోసహా 39 మంది వ్యక్తుల పౌరసత్వం రద్దు

ఢాకా, ఏప్రిల్ 22— నూరుల్ అమీన్‌తో సహా 39 మంది వ్యక్తుల పౌరసత్వాన్ని రద్దుచేసినట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వం నిన్న ప్రకటించింది.

బంగ్లాదేశ్ విమోచనకు ముందునుంచి వారు విదేశాలలో వుంటున్నందువల్ల వారి పౌరసత్వాలను 1972 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 149 క్రింద రద్దుచేశాడు.

పాకిస్తాన్ వైస్‌ప్రెసిడెంట్ నూరుల్ అమీన్ బంగ్లాదేశ్‌నుంచి వెళ్ళిపోయారు.

విద్యుదుత్పత్తి హెచ్చింపుకు పెద్ద ఎత్తున చర్యలు

వచ్చే రెండేళ్లలో కరెంట్ కొరత తొలగగలదని కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ డి.పి. ధార్ వివరణ

అహ్మదాబాద్, ఏప్రిల్ 22— దేశంలో ప్రస్తుతంవున్న విద్యుత్ సంక్షోభం చాలవరకు తగ్గగలదని కేంద్ర ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ నే డిక్కడ చెప్పాడు.

పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ వచ్చే రెండు సంవత్సరాలలో విద్యుదుత్పత్తి హెచ్చింపుకు పెద్దఎత్తున చర్యలు గైకొంటున్నట్టు ఆయన చెప్పాడు.

ప్రస్తుతం విద్యుత్శక్తి, ముడివస్తువుల కొరతకు పెక్కు కారణాలు వున్నప్పటికీ, ప్రధానమైన రంగంలో ఉత్పత్తిలో తగిన వృద్ధి లేకపోవడం ముఖ్యకారణమని శ్రీ ధార్ అన్నాడు

అయితవ ప్రణాళికలో ఎరువులు, ఉక్కు, నాకుఫెరస్ లోహాల ఉత్పత్తికి ప్రాధాన్యమివ్వడం దృష్ట్యా, ముడివస్తువుల సమృద్ధిగా దొరికే అవకాశం హెచ్చుతుందని ఆయన చెప్పాడు.

ప్రధానమైన రంగాలలో ఉత్పత్తి పెరిగితే ముడివస్తువుల పరిస్థితి మెరుగవుతుందని ఆయన వివరించాడు.

పెక్కు రాష్ట్రాలలో విద్యుత్శక్తి కొరతకు సంబంధించిన సమస్యలను కొన్ని సంఘాలు పరిశీలిస్తున్నాయని. వీరు ప్రస్తుత విద్యుత్శక్తి కొరతను వివరించడానికి వ్యవస్థకాలేక, దీర్ఘకాలికపరకాలమునూహించవచ్చునని ఆయన చెప్పాడు.

ప్రస్తుతం వున్న విద్యుత్ కేంద్రాలు కూడా నిధులు, పరికరాల కొరత కారణంగా పూర్తి ఉత్పత్తి శక్తిని ఉపయోగించడం లేదని శ్రీ ధార్ చెప్పాడు. అందువల్ల, వీటికి అవసరమైన, విధులను పరికరాలను మొదట అందచేయాలని ఆయన అన్నాడు.

పూర్తి ఉత్పత్తి శక్తిని వినియోగించడం ద్వారా, మరింత సత్రమైన నిర్వహణ ద్వారా, వచ్చే ఏడాది మే నాటికి 450 మెగావాట్ల విద్యుత్శక్తి అదనంగా ఉత్పత్తిచేయడానికి వీలు ఏర్పడుతుందని ఆయన చెప్పాడు.

అణువిద్యుత్శక్తికి సంబంధించినంత వరకు, అది అనుకున్నంత చౌక కాదని ఆయన అన్నాడు.

జలవిద్యుత్ కేంద్రాలు వీలుకాని చోట, బొగ్గు సేకరణ ఆర్థికంగా సుసాధ్యంకాని చోటు మాత్రమే అయి విద్యుత్ కేంద్రాల గురించి యోచించవలసివుంటుందని ఆయన చెప్పాడు.

సమైక్యతను సమర్థిస్తూ ఊరేగింపు

విజయవాడ, ఏప్రిల్ 22— రాష్ట్ర సమైక్యతను సమర్థిస్తూ నేటి సాయంత్రం ఇక్కడ కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

ధరలను అదుపుచేయాలని, భూసంస్కరణలను అమలుజరపాలని కూడా ఊరేగింపులో పాల్గొన్నవారు నినాదాలు చేశారు.

అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల సమ్మె దేశవ్యాపితం కాగల పరిస్థితి

ఉద్యోగుల అఖిలభారత కార్యాచరణ సంఘం చైర్మన్ శ్రీ ఘోష్ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— ముందుగా ప్రకటించకుండానే ఈ నెల 18వ తేదీన పశ్చిమ రైల్వేలోని అయిదు, ఉత్తర రైల్వేలోని ఒక డివిజన్‌లోగల అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల ప్రారంభించిన సమ్మె దేశవ్యాపితమైన సమ్మెగా పరిణమించవచ్చునని అఖిలభారత అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ల కార్యాచరణ సంఘం చైర్మన్ శ్రీ ఆర్. ఎన్. ఘోష్ నేడిక్కడ ప్రకటించాడు.

ఏప్రిల్ 17 వ తేదీన అమ్రిత్‌సర్ డివిజన్‌కు చెందిన ముగ్గురు అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లను విడుదలచేయాలని, తదితరులపైనగల అరెస్టు వారెంట్స్‌ను ఉపసంహరించాలని, అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్యను గుర్తించడానికి ఆందోళనను ఉధృతం చేయాలని సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం ఒక తీర్మానంలో నేడు సూచించింది.

తమ పాదక బాధకాలను పశ్చిమ రైల్వే జనరల్ మేనేజరుకు తెలియజెప్పడానికిగాను ఒక ప్రతినిధి వర్గం వెళ్ళగా అరెస్టులు జరిగినాయని శ్రీ ఘోష్ తెలియజేశాడు.

అవసరాల ప్రాతిపదికపై కనీసవేతనం వుండాలని, బోనస్ ఇవ్వాలని సర్వసభ్య సమావేశం కోరింది. సమావేశాన్ని కేంద్ర విద్యాశాఖ ఉప మంత్రి శ్రీ డి. పి. యాదవ్ ప్రారంభించాడు.

రైల్వేమంత్రి వివరణ

బొంబాయి, ఏప్రిల్ 22— సమ్మె కారణంగా ప్యాసింజర్, గూడ్సురైళ్ళు రాకపోకలకు అంతరాయం ఎర్పడినప్పటికీ సెక్షన్లలో స్టేషన్‌మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్లతో చర్చలు జరపడానికి తాను సిద్ధంగా వున్నట్టు రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడిక్కడ ప్రకటించాడు.

ప్రాంతీయ రైల్వే వినియోగదారుల సంప్రతింపుల సంఘం పక్షాల సమ్మెకు సంబంధించినంత వరకు, అది అనుకున్నంత చౌక కాదని ఆయన అన్నాడు.

గుజరాత్, మహారాష్ట్ర ప్రాంతాలు క్లిష్ట పరిస్థితిలో వుండగా రైల్వే ఉద్యోగులు సమ్మెకు పూనుకొనడం దురదృష్టమని శ్రీ మిశ్రా వ్యాఖ్యానించాడు.

హైదరాబాద్, ఏప్రిల్ 22— రెవిన్యూ బోర్డులో ల్యాండ్ సీలింగ్ విభాగం ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఆర్. పార్థసారథి యూనిఫార్మ్ సివిల్ సర్వీసెస్ డైరెక్టరుగాను, సంక్షేమ శాఖ ఎక్స్ అఫీషియో డిప్యూటీ కార్యదర్శిగాను నియమితులయ్యారు.

శ్రీ జి. సంజీవరెడ్డి

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడుగా ఎన్నిక

హైదరాబాద్, ఏప్రిల్ 22— రాష్ట్ర ఐ. (ఎన్.టి.యు.సి.) పోటీ సంస్థ అధ్యక్షుడుగా శ్రీ జి. సంజీవరెడ్డి ఎన్నికయ్యాడు.

ఇటీవల జరిగిన వార్షిక ప్రతినిధుల సమావేశంలో ఈ కింపితాడు ఎన్నికయ్యాడు.

వర్కింగ్ ప్రెసిడెంటు శ్రీ డి. అయ్యోజీ రావు, ప్రధాన ఉపాధ్యక్షుడు శ్రీ జి. వీరభద్రం, ఉపాధ్యక్షులు శ్రీయుతులు టి. నజీర్ అహ్మద్, పి.జె. మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. లక్ష్మయ్య, సంయుక్త ప్రధాన కార్యదర్శి శ్రీ యిస్వంత్‌రావు, మరి అదుగురు కార్యదర్శులు, ఐదుగురు ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎన్నికయ్యారు.

ఆంధ్ర సమస్యపట్ల కేంద్రం వ్యూహం

ఉత్తరప్రదేశ్ ఎన్నికల ఫలితాలతో ముడిపడివుందని శ్రీ పిలూమోడి వ్యాఖ్య

లక్నో, ఏప్రిల్ 22— కాంగ్రెసు పార్టీపట్ల ప్రజలకు గల భ్రమలు అన్నీ తొలగినాయని. బంకా నియోజకవర్గం నుంచి లోకసభకు జరిగిన ఉప ఎన్నిక ప్రజల మనోభావాలలో వచ్చిన పరివర్తనను సూచిస్తున్నదని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ పిలూమోడి నేడు ఉద్ఘాటించాడు.

ఆయన నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోను రాష్ట్రాలలోను అధికారంలోవున్న కాంగ్రెసు ప్రభుత్వాలు ప్రజల సమస్యలను పరిష్కరించ లేకపోయినాయని, పైగా వారికి బాధగా పరిణమించాయని విమర్శించాడు.

దుర్వినియోగత్వం వారినుంచి దేశాన్ని కాపాడడానికిగాను కాంగ్రెసు పార్టీపట్ల ప్రజలకుగల సమస్యాన్ని ఎలా పద్వినియోగ పర్చుకోవాలోకూడా ఊహించలేని హీనమైన పరిస్థితిలో ప్రతిపక్షాలు వున్నందుకు శ్రీ మోడి విచారం వ్యక్తంచేశాడు.

ఉత్తరప్రదేశ్ శాసనసభకు ఎన్నికలు 1974 ఫిబ్రవరి కంటె ముందే జరుగుతాయని ఆయన భావించాడు.

ప్రతిపక్షాల పరిస్థితిని ఆధారంగా చేసుకొని పరిస్థితిని ఉపయోగించుకొనవచ్చునని ప్రధాని ఇందిర కనుక భావిస్తే అలా చేయడానికి ఆమె వెనుకాడరని కూడా శ్రీ మోడి విమర్శించాడు.

ఎన్నికలు జరిగే తేదీ విషయమై ప్రధాన మంత్రి హామీ ఇచ్చినా కూడా ఆమె మాటలను నమ్మరాదని అంటూ ఆయన ఇలా పేర్కొన్నాడు:

"లోకసభ రద్దు కాకాలందని 1970 నవంబరులో ఆమె హామీ ఇచ్చి వారం రోజులకే పార్లమెంటును రద్దుచేసిన సంగతిని మరచిపోగలమా!" అని ఆయన ప్రశ్నించాడు.

ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెసు పరిస్థితి విలక్షణగా లేదని ఆయన అన్నాడు.

ప్రభుత్వ విధానాలన్నీ ఉత్తరప్రదేశ్ పరిస్థితిపై ఆధారపడి వున్నాయని. ఉత్తరప్రదేశ్ కోసం ప్రభుత్వం ఒరిస్సా, మణిపూర్‌లను త్యాగం చేసిందని ఆంధ్ర సమస్యను పరిష్కరించడంలేదని ఆరోపించాడు.

1
శ్రేష్ఠమైన వర్జీనియా పొగాకు, మంచి నైపుణ్యంతో మిశ్రమం. ఉల్లాసకరమై, లక్షలాది ప్రజలకు ఆనందమిచ్చే పనామా.
ప్రయోజనం రెండింతలు
2
సంపూర్ణంగా భారతీయం—మన పనామా అమూల్యమైన విదేశ మారకం పొదుపుకు సహాయపడుతున్నది. అయితే అత్యధికంగా ఈ దేశంలో విదేశ కంపెనీలు తయారు చేసే సిగరెట్లన్నిటితో విదేశమారకం నష్టమై పోతున్నది.
Panama 20 CIGARETTES
పనామా
గోల్డెన్ టోబాకోహాని ఉత్పత్తి
GT (P) 708-TEL.

జగపతి ఆర్ట్ పిక్చర్స్
బంగారు బాబు
వి.బి.రాజేంద్రప్రసాద్
పిచ్చివాడనే పేరు
బాటున మాటు వేసినావు
పిల్లదాని పెదవిమీద
కాటు వేసినావు...

1973 ఏప్రిల్ 23 సోమవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
చైత్ర బహుళ షష్ఠి
షష్ఠి: తె॥ 4-54
మూల: సా॥ 11.17
వర్జ్యం: ఉ॥ 9.31 నుంచి
రా॥ 9.51 వరకు
• • •
1973 ఏప్రిల్ 24 మంగళవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర
చైత్ర బహుళ సప్తమి
సప్తమి: పూర్తి
పూర్వాషాఢ: సా॥ 1-42
వర్జ్యం: సా॥ 10.24 నుంచి 12.08వరకు

"తమసోమా జ్యోతిర్గమయ"

ఆంధ్రజ్యోతి

ప్రాంతీయ, మతతత్వాల నిర్మూలనకు కృషి

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— దేశం ప్రస్తుతం ఐయటనుంచి. అంతరంగికంగాను ప్రమాదాలను ఎదుర్కొంటున్నదని, ప్రగతికి అవరోధంగావున్న ప్రాంతీయ, మతతత్వాలకు వ్యతిరేకంగా దృఢంగా నిలవాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రజలకు సూచించారు.

రామకృష్ణ మఠానికి సంబంధించిన స్వామి అవిదానంద విద్యా, సాంఘిక, ఆర్థిక పోరవలను గురించిన పదస్సును ప్రారంభిస్తూ ఆయన ఈ సూచన చేశారు.

మనకు ఉన్నత సంస్కృతి, ప్రేమ, సౌభ్రాతృత్వతత్వం వున్నప్పటికి, అవరణలో కులం, మతం, భాషవంటి కృత్రిమ భేదాలు నెలకొనడం విషాదకరమని ఆయన పేర్కొన్నారు.

మతం పేరుతో హింసాద్వేషాలను రెచ్చగొట్టరాదని వివిధ మతాలవారికి శ్రీ గిరి విజ్ఞప్తి చేశారు.

దేశం మిక్కిలి క్లిష్ట దశలో వున్న ఈ తరుణంలో మంచితనం, దయాదర్శం, సహనం, ప్రేమవంటి ప్రాథమిక విలువలకు ప్రాధాన్య మివ్వాలని ఆయన సూచించారు.

మహామనీషులు సూచించిన మార్గాలను మనం గుర్తుంచుకొనాలని ఆయన అన్నారు. వారి మార్గాలను అనుసరించడంద్వారా వారిని మనం గౌరవించగలమని ఆయన చెప్పారు.

సిక్కిం సమస్యపట్ల ప్రభుత్వం విధానం

శ్రీ మురార్జీ దేశాయ్ సమర్థన

బరోడా, ఏప్రిల్ 22— సిక్కిం, పాకిస్తాన్ యుద్ధ ఖైదీల సమస్యపై భారత ప్రభుత్వం వైఖరిని మాజీ ఉపప్రధాని, సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ సమర్థించారు.

సిక్కింలో ఇటీవల జరిగిన సంఘటనల గురించి ప్రస్తావిస్తూ. "మన పొరుగు దేశం సహాయాన్ని కోరినప్పుడు మౌనంగా వుండలాము" అని ఆయన అన్నారు.

గోధుమ వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆ వాణిజ్యాన్ని స్వాధీనంచేసుకోవడం మంచిదేనని, అయితే దాన్ని స్వాధీనం చేసుకొన్న వద్దతి మంచిదికాదని శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

తమ పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

"పొరుగుదేశాలతో శాంతినే కోరుతున్నాము"

ప్రెసిడెంట్ భుట్టో ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22—పాకిస్తాన్ తన ఇరుగుపొరుగు దేశాలతో శాంతియుతంగా, మైత్రితో జీవించాలని "ఎట్టగా ఆకాంక్షిస్తున్నట్టు" ప్రెసిడెంట్ భుట్టో ఉద్ఘాటించారు.

అదే సమయంలో పాకిస్తాన్ గౌరవాన్ని, స్వాతంత్ర్యాన్ని కాపాడుకొనడానికి ఎట్టి త్యాగాలకైనా సిద్ధమేనని ఆయన చెప్పారు.

కాకుల్ మిలిటరీ అకాడమీలో విన్న ప్రసంగిస్తూ, జాతీయ పునర్నిర్మాణానికి తమ దేశం శాంతిని కోరుతున్నదని భుట్టో చెప్పినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

విద్యార్థులు, ఎన్.జి.ఓ.లపై కేసుల ఉపసంహరణ

శ్రీ హెచ్.సి. సరీన్‌కు తిరుపతి శాసనసభ్యుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఏప్రిల్ 22— ప్రత్యేకాంధ్ర ఉద్యమం ప్రారంభంఅయిన తరువాత తిరుపతి శాసనసభ్యుడు, సమైక్యతావాది అయిన శ్రీ విజయభామణి, తమ నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా వచ్చారు. నియోజకవర్గంలోని పెద్దమండి ప్రముఖులను ఆయన కలుసుకొని చాలా సమస్యలను గురించి చర్చించారు.

ఇటీవలి ఆందోళనలో విద్యార్థులపై, ఎన్. జి. ఓ. లపై పెట్టిన అన్ని కేసులను ఉపసంహరించాలని తాను గవర్నర్ సంహాదారు శ్రీ సరీన్‌ను కోరినట్టు శ్రీ విజయభామణి విలేకరులతో చెప్పారు.

సమ్మె కాలాన్ని ప్రత్యేక సెలవుగా పరిగణించి, ఎన్. జి. ఓ.లకు జీతాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఉద్యోగ సరళత వ్యవధిని పెంచాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంకి

తిరుపతి పట్టణ కోపరేటివ్ టౌన్ బ్యాంకి అధ్యక్షుడుగా శ్రీ సిరిగిరి రామానుజులు, ఉపాధ్యక్షుడుగా దుంగండ్ల రామిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయారు.

కాంగ్రెసు నిరంకుశ పాలనకు ప్రతిఘటన

శ్రీ మధులిమాయే ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 22—బంకా నియోజకవర్గంనుంచి లోకసభకు ఇటీవల ఎన్నికయిన సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెసు అనీతికరమైన, నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు సమైక్యంగా కృషి చేసేటట్టు చూడడానికి తాను ప్రయత్నించగలనని తెలిపారు.

ప్రస్తుత ప్రభుత్వ విధానాలను బట్టబయలు చేయడమే ప్రతిపక్షాల సమక్షి కృషి ముఖ్యాశయం కావాలని ఆయన స్పష్టీకరించారు.

సోషలిస్టు పార్టీల సమైక్యత గురించి ప్రస్తావిస్తూ, శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ నాయకత్వాన గల సోషలిస్టు పార్టీలో చేరవలసిందిగా దేశంలోని సోషలిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ ప్రభునారాయణ్ సింగ్, శ్రీ జగదీశ్ తోషితో సమేతంగా ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్‌లకు చెందిన కొందరు సోషలిస్టు నాయకుల వైఖరి గురించి విమర్శిస్తూ, వారు కాంగ్రెసులో ప్రవేశించకుండా, తమ పార్టీలో చేరి, సోషలిస్టు శక్తులను బలపరచాలని శ్రీ మధులిమాయే కోరారు.

ఇండియాలో మరణించిన పాకిస్తానీలు

170 మంది అని రావల్పిండిలో అధికార ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— ఇండియాలోని పాకిస్తాన్ ఖైదీలు, నిర్బంధంలో వున్న పౌరుల మరణాల గురించి భారత ప్రభుత్వం ఇచ్చిన అంకెలు సరియైనవి కావని పాకిస్తాన్ ప్రభుత్వం నేడు పేర్కొన్నది.

ఇండియాలో నిర్బంధంలో వున్న పాక్ పౌరులు కాని, ఖైదీలు కాని 170 మంది మరణించారని, కాని శ్రీ జగ్‌జీవన్‌రామ్ 47 మంది మాత్రమే చనిపోయినట్టు ప్రకటించారని ఇస్లామాబాద్‌లోని అధికార ప్రతినిధి తెలియజేశారు.

జబ్బులవల్ల మరణించిన పాకిస్తానీల సంఖ్యను ఇండియా కావాలని అణచివేస్తున్నదని ఆ ప్రతినిధి తెలియజేశారు

జబ్బులవల్ల 61 మంది పాకిస్తాన్ యుద్ధ ఖైదీలు, 60 మంది పౌరులు మరణించినట్టు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ తెలియజేసిందని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

స్వేచ్ఛామండలంగా హైదరాబాద్ నగరం

ప్రధాని పథకాన్ని రూపొందించే అవకాశం కలదని విజయవాడలో శ్రీ మండలి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 22—

హైదరాబాద్ నగరాన్ని స్వేచ్ఛామండలంగా ఏర్పాటుచేసి, ఆంధ్ర, తెలంగాణా ప్రజలు సమైక్యరాష్ట్రంలో యథాతథంగా నివసించేందుకు ప్రధానమంత్రి ఒక పథకాన్ని రూపొందించే అవకాశంకలదని రాష్ట్ర మాజీ సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేడిక్కడ తెలియజేశారు.

సమైక్యరాష్ట్రంలో మనకున్న అడ్డంకులు తొలగిందనానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తాము ప్రధాన మంత్రి ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఢిల్లీకి వెడుతున్నామని శ్రీ మండలి పేర్కొన్నారు.

మే నెలాఖరులోపుగా రాష్ట్ర ప్రత్యేకవాదులు, సమైక్యవాదులతో ప్రధాన మంత్రి ప్రసుతం వున్నపైన సమస్యలపై చర్చలు రిజర్వు ఒక నిర్ణయానికి రాగలరని, జూన్ నెలాఖరు నాటికి రాష్ట్రపతి పాలన రద్దయి కొత్త మంత్రివర్గం ఏర్పడే అవకాశాలు కలవని ఆయన లాగా భావాన్ని వెల్లడించారు.

హైదరాబాద్‌లో ముల్కీ నిబంధనలను రద్దుచేస్తే తెలంగాణావారు అల్ప తరంచేస్తే స్థితి వుండదని ఆంధ్రులు కూడ సంతృప్తి పడే అవకాశాలు కూడ కలవని ఆయన పేర్కొన్నారు.

సమైక్యరాష్ట్రాన్ని కోరేవారు ఆంధ్రకు వచ్చి ఎలిలేని కొందరు అన్నా తాము ఇంతవరకు బయటకు కైకలూరు, గుడివాడ, దివి తాలూకాలలో 50 సమావేశాలలో వాళ్లొన్నామని, సమైక్యవాదులను మేళతాళాలతో ప్రజలు ఊరేగించి, వన్నాలించి స్వాగతం చెప్పారని అన్నారు. రాష్ట్ర సమైక్యతకు ప్రజలు ఉత్సాహం చూపారని శ్రీ కృష్ణారావు వివరించారు.

హైదరాబాద్ పట్టణంలో వున్న ఆంధ్రులకు సమానహక్కులు కావాలని, ఆంధ్ర, తెలంగాణా అన్నదేశం హైదరాబాద్‌లోనే మాత్రం కనుమరుగవుతున్నదని అన్నారు. ముల్కీ రూల్సును సడలించడం చేసుకొనాలని అన్నారు. ప్రభుత్వంపై అసంతృప్తి వున్న వారు ఇక్కడి ఉద్యమాన్ని నిర్వహించారని, దాని వల్ల మార్చినెలాఖరులోపుగా 30 కోట్లరూపాయలు వ్యయమవడమేగాక కార్యక్రమం కుంటుపడిందని ఆయన తెలియచేశారు.

స్థానిక లక్ష్మీటాకీస్‌లో నేటి ఉదయం కృష్ణాజిల్లా వెనుకబడిన, ఉపహీన వర్గాల పెడరేషన్ రాష్ట్ర సమావేశానికి శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షత వహించారు.

పెడరేషన్ అధ్యక్షులు శ్రీ మిద్దె రామకృష్ణారావు స్వాగతం చెప్పారు.

కార్యదర్శి శ్రీ సుందర కనకరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యంవచ్చి 25 సంవత్సరాలు అయినా వెనుకబడిన తరగతులవారికి సహాయం జరగలేదని ప్రభుత్వం ఏవిధంగా తలపెట్టినా అమలు జరగకుండా ప్రభుత్వ సిబ్బంది అడ్డుతగులుతోందని అన్నారు.

శ్రీ కృష్ణారావు ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ ఉపహీన వర్గాలలో, పేద వర్గాలలో దైన్యత వుండి, దైన్యవంతంగా వ్యవహరిస్తే ప్రభుత్వం తలపెట్టిన సంస్కరణలు ప్రయోజనకారిగా వుండగలవని అన్నారు.

పరిపాలనా యంత్రాంగంలో లంచగొండితనం అధికంగా వుందని. అందువల్ల పరిపాలనా యంత్రాంగాన్ని మార్చు చేసి సంస్కరణలు అమలు జరిపేందుకు విరివైన యంత్రాంగాన్ని నియమించుకొనవలసిన అవసరం కలదని తాము నిర్వహించిన 10 నెలల మంత్రివర్గపు అనుభవంతో చెప్తున్నానని ఆయన అన్నారు.

14 వందలకోట్ల రూపాయలు నల్లధనం దేశంలో వున్నదని. స్వతంత్రం వచ్చిన తరువాతనుంచి ఎంతెంత ఆస్తిపాస్తులు కలవనే వివరాన్ని వెల్లడించేట్టు దళిత వర్గాలవారు అందరు కృషి చేయాలని అన్నారు. దేశంలో సంపన్నవర్గాలవారు పదిశాతం మాత్రమే కలరని, వెనుకబడిన తరగతుల జాతులవారు 90 శాతం వున్నారని వారి పక్షాలు పుచ్చుకొనాలని, వెనుకబడిన వర్గాలవారు చెప్పాలని ఆయన కోరారు.

కనిపాపకాలాలు కలుగచేసుకొనేందుకు సైనాటివర్గాలు ఐయకపడాలని, అందరు సిద్ధాంతంగావుండి ఇందిరాగాంధి పతకాలను అమలుపరచాలని ఆయన తెలియచేశారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. నాగన్న మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల ప్రతినిధులు ఈ మధ్య శ్రీమతి ఇందిరా గాంధిని చూచారని దేశంలో వెనుకబడిన తరగతుల వారి సమావేశాలు ఏర్పాటుచేసి వారిని ధన్యవంతులుగా చేయాలని అపి కోరిందని. అందువల్ల గుంటూరులో ఈనెల 29 వ తేదీన అభివృద్ధి సైనారిటీల, ఉపహీన వర్గాల సమావేశం ఏర్పాటు చేశామని, కృష్ణా, గుంటూరు, నెల్లూరు ప్రకాశంజిల్లాలనుంచి ప్రతినిధులను ఆ సమావేశానికి పంపాలని కోరారు.

శాసనసభ్యుడు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు మాట్లాడుతూ సైనారిటీ వర్గాల తరపున అనేక జేబు సంస్థలు వున్నాయని అన్నారు.

(గ్రామ, తాలూకా, వారిగాజిల్లా స్థాయిలు జరిపి వారినుంచి ప్రతినిధులను ఎన్నికొని ఈనెల సమావేశం ఏర్పాటుచేయడం మంచిదని అన్నారు. నేడు జరిగే సమావేశంలో వెనుకబడిన తరగతుల ప్రాతినిధ్యం అంతంగాకనిపిస్తోందని అన్నారు. తాము మాత్రంగా సమావేశాలను ఏర్పాటుచేసి నాయకత్వాన్ని బలపరచుకొనే విధానాలను మానుకొనాలని ఆయన హెచ్చరించారు.

శాసనసభ్యులు శ్రీమతి సరోజిని అనందయి, శ్రీ దమ్మాలపాటి రామారావు, శ్రీ అనిపాషా, శ్రీ కొరయ్య ప్రభృతులు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులవారు సమంతంగా సంప్రదాయపు ధ్యేయాన్ని కార్యక్రమాలను చేపట్టాలని హెచ్చరించారు.

ప్రఖ్యాత విప్లవకారుడు శ్రీ ఎస్. సి. భట్టాచార్య మృతి

కాన్పూరు, ఏప్రిల్ 22— ప్రఖ్యాత విప్లవకారుడు, పత్రికారచయిత, హిందీకవి శ్రీ సురేష్‌చంద్ర భట్టాచార్య వారం రోజులుగా స్పృహలేని స్థితిలోవున్న తర్వాత నేటి ఉదయం ఇక్కడి ఉద్రులా ఆసుపత్రిలో మరణించారు. ఈయన వయస్సు 73 సంవత్సరాలు.

శ్రీ భట్టాచార్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

శ్రీ భట్టాచార్య బెనారస్, కరోరి క్షత్ర కేసులలో ఎనిమిదేళ్ళు జైలుశిక్ష అనుభవించారు. తర్వాత ఆయన కీర్తిస్థాయిని జ్ఞానేష్ శంకర్‌విద్యార్థికి ముఖ్య సహాయకుడుగా మారారు. హిందీ వార పత్రిక "ప్రతాప్" లో చేరి, సంపాదకుడుగా అయ్యారు.

భర్తీకావలసినఆరు అసెంబ్లీ సీటులు

హైదరాబాద్, ఏప్రిల్ 22— ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి అరు ఉప ఎన్నికలు జరగవలసి వున్నాయి. ఇందులో అయిదు నియోజక వర్గాలలో సభ్యులు చనిపోవడం వల్ల ఒక నియోజకవర్గంలో స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ వి. రత్న సభాపతి రాజీనామా వల్ల ఉప ఎన్నికలు జరగవలసి వుంది.

ప్రత్యేక ఆంధ్ర సమస్యపై జై ఆంధ్ర ఫ్రంట్ నిర్ణయం మేరకు శ్రీ రత్న సభాపతి తన సభ్యత్వానికి రాజీనామా చేశారు.

కడపలో జనరల్ ఎన్నికలలో ఈ అసెంబ్లీ స్థానాలలోను మూడు కాంగ్రెసువారు గెలుచుకొనగా, రెండింట ఇండిపెండెంట్లు, ఒక స్థానంలో స్వతంత్రపార్టీ అభ్యర్థి గెలుపొందారు.

కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ వి. జి. ఆర్. కె. ఎం. ప్రసాద్ 1972 ఆగస్టు 20 వ తేదీన మరణించడంవల్ల ఖాళీ ఏర్పడగా, 1972 సెప్టెంబర్ మూడవ తేదీన ఆదిలాబాద్ జిల్లా లక్సెట్టిపేటలో మాజీ ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మృతివల్ల ఖాళీ ఏర్పడింది.

1972 అక్టోబరు 13 వ తేదీన శ్రీ డి. ఆంజనేయులు మృతివల్ల చిత్తూరు స్థానం, డిసెంబరు 25 న మాజీ వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం మృతివల్ల ఉయ్యూరు స్థానంలో ఖాళీ ఏర్పడింది.

మాజీమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి మృతివల్ల చిత్తూరు జిల్లా కాళహస్తి నియోజకవర్గంలో ఖాళీ ఏర్పడింది.

జై ఆంధ్ర ఫ్రంట్ నిర్ణయంమేరకు అసెంబ్లీ సభ్యత్వానికి స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ వి. రత్నసభాపతి రాజీనామా చేయడంతో మరొక ఖాళీ ఏర్పడింది.

ఇవి ఇలావుండగా అనంతపురం జిల్లా గుత్తి నియోజకవర్గంనుంచి ఎన్నికైన ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ డి. వెంకటరెడ్డి ఎన్నిక చెల్లనేరదని రాష్ట్ర హైకోర్టు విన్న తీర్పు చెప్పింది.

జనవరి 16 వ తేదీన ఆ అసెంబ్లీని సస్పెండ్ చేసి రాష్ట్రపతిపాలన విధించారు.

దిండిగల్ ఉపఎన్నిక

కాంగ్రెసు పార్టీ విజయాన్ని సాధించాలని శ్రీ సంపత్ విజ్ఞప్తి

మద్రాసు, ఏప్రిల్ 22— తమిళనాడు కాంగ్రెసు కమిటీ కార్యవర్గసభ్యుడు శ్రీ ఇ. వి. కె. సంపత్ నేడిక్కడ మాట్లాడుతూ, దిండిగల్ లోకసభ ఉపఎన్నికలో పోటీ చేసే విషయమై హామీలివ్వడానికి వస్తే చెప్పి, పార్టీ అభ్యర్థి విజయ సాధనకు దీక్షతో సమైక్యంగా కృషిచేయాలని కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పార్టీ అభ్యర్థిని నిర్ణయించిన తర్వాత పోటీచేయడమా, లేదా అన్న విషయాన్ని గురించి అభ్యర్థనలు కొనసాగించడం సముచితం కాదని ఆయన అన్నారు.

తాను ఇప్పటివరకు చిన్నపై ఇరిని అవలంబిస్తున్నప్పటికి, పార్టీ అభ్యర్థి విజయాన్ని సాధించడానికి క్రమశిక్షణగల కార్యకర్తగా పనిచేసే విధం ఎప్రిల్ 26వ తేదీన దిండిగల్ వెళుతున్నట్టు శ్రీ సంపత్ ప్రకటించారు

దిండిగల్ ఉప ఎన్నికలో పాత కాంగ్రెస్ అభ్యర్థి

మద్రాస్ ఏప్రిల్ 22—దిండిగల్ పార్లమెంటరీ నియోజకవర్గానికి జరిగే ఉప ఎన్నికలో ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ ఎస్. ఎస్. వి. చిత్తాన్‌ను నిర్ణయించారు.

ఈ నియోజకవర్గంలో తమ అభ్యర్థులను మార్చివేస్తు డి. ఎం. కె. కాంగ్రెసువారిలు ఇదివరకే నిర్ణయించినవి.

అన్నా డి. ఎం. కె. తమ అభ్యర్థిని ఒకటి రెండు రోజులలో ప్రకటించవచ్చు.

శ్రీ ఆరం వెంకటరెడ్డి హైదరాబాద్ పయనం

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

నెల్లూరు, ఏప్రిల్ 22—మాజీ మంత్రి శ్రీ ఆరం వెంకటరెడ్డి నిన్న కారులో బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు. వారు అక్కడి నుంచి 23వ తేదీ ఢిల్లీ వెడుతున్నారు. ఏదుగాక కోవూరు శాసనసభ్యుడు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మద్రాసునుంచి ఢిల్లీ వెడుతున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 22—నగర పోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ హన్స్‌రాజ్ జైస్వాల్ మొన్న ఒక ప్రకటనచేస్తూ బంకా పార్లమెంటరీ నియోజకవర్గం ఉప ఎన్నికలో గెలిచిన శ్రీ మధులిమాయేను అభినందించారు.

జిల్లా అన్నార్తులకు అనుబంధంగా పోలిక్లినిక్స్

జిల్లా అన్నార్తులకు అనుబంధంగా పోలిక్లినిక్స్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్టు క్విలన్ వార్త.

జనవాక్యం

గ్రంథాలయ చట్టాన్ని సమూలంగా సవరించవలసిన అవశ్యకత

గ్రంథాలయ చట్టంద్వారా జిల్లా గ్రంథాలయ సంస్థలు ఏర్పడి రెండు దశాబ్దాలు పూర్తి అయినది. ఈ రెండు దశాబ్దాలనుంచి వీటిలో పని చేస్తున్న గ్రంథాలయోద్యోగులు అర్థికంగా, మానసికంగా దారుణమైన పరిస్థితులకు గురైనారు.

చట్టంలో రూపొందించినట్టు పంచాయతీలు కట్టే లైబ్రరీ సెస్సు, అంతే మొత్తానికి సమానంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు మాత్రమే గ్రంథాలయాల నిర్వహణకు ప్రధానమైన ఆర్థిక వనరులు. చట్టంలో ఏటా పెరిగే గ్రంథాలయాల నిర్వహణ ప్రసక్తి లేదు.

రాష్ట్రంలో వందలసంఖ్యలో గ్రంథాలయాలను తెరవడం గ్రంథాలయోద్యోగులకు నెలల తరబడి జీతాలు బకాయి పడడం, గ్రంథాలయాలకు పుస్తకాలు కొనుగోలు పూర్తిగా లగ్గిపోవడం, మొత్తం గ్రంథాలయ ప్రగతి స్తంభించిపోవడం జరుగుతున్నది.

వరుసగా అయిదారు నెలలపాటు జీతాలు రాకుంటే, వేరక ఆధారం ఏమీ లేని గ్రంథాలయోద్యోగుల జీవితాలు ఎంత దుర్భరమో, మానవ కారుణ్య దృష్ట్యా ఆలోచించి, సత్వర పరిష్కారాన్వేషణకు సమాయత్తం కావలెనని ప్రభుత్వాన్ని ప్రార్థిస్తున్నాము.

గ్రంథాలయచట్టం ప్రస్తుత రూపంలో జీవించివున్నంత కాలం గ్రంథాలయోద్యోగు లెవ్వరు నిశ్చలంగా, నిర్భయంగా, మర్యాదగా జీవించలేరనే సత్యాన్ని మరొకసారి స్పష్టం చేయదలచుకున్నాను. గ్రంథాలయ చట్టాన్ని అనాంతం సవరించవలసి వున్నది.

కేవలం ఇంటిపన్ను వసూళ్ళలో నాలుగు శాతం మొత్తంతోనే ఆంధ్రప్రదేశ్‌లోని ఇంత పెద్ద గ్రంథాలయ శాఖను విజయవంతంగా నిర్వహించగల మనుకోవడం సాహసమే, దీనివల్ల వేలాది గ్రంథాలయోద్యోగులను అతకతైరలో ఇరికించి, నెలల తరబడి జీతాలు లేని సమయంలో ఉద్యోగులను ఆకలి బాధలకు దోహదం చేయడమే కాగలదు.

ఉద్యోగులు ప్రశాంతంగా, ఉత్సాహంగా గ్రంథాలయ ప్రగతికి, విజ్ఞానాభివృద్ధికి అతి ధీరంగా కృషిచేయడానికి నెల నెల మొదటి తేదీకి, జీతారివ్వడం కనీస ధర్మం అని మనవి చేస్తున్నాను. ఈ ధర్మాన్ని ప్రభుత్వం నెరవేర్చవలెనంటే జిల్లా గ్రంథాలయ సంస్థలలో పనిచేసే ఉద్యోగుల సర్వీసును ప్రొవిన్షియలైజ్ చేయడమే ఏకైక మార్గం. ఈ కర్తవ్యాన్ని తక్షణమే అమలుజరపవలసి వున్నది.

వి. రాధాకృష్ణరాజు,
కార్యదర్శి, జిల్లా గ్రంథాలయోద్యోగుల సంఘం,
రాయచోటి, కడప జిల్లా

నిరక్షరాస్యతా నిర్మూలనకు అక్షరాస్యుల పూనిక

సుమారుమైన భారత దేశం ప్రపంచ జనాభాలో రెండవ పెద్ద దేశం. 1971 జనాభా లెక్కల అందనా ప్రకారం భారతదేశం జనాభా దాదాపు 55 కోట్లు. ప్రస్తుతం భారతదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య దాదాపు 39 కోట్లు కలదు.

ప్రభుత్వంవారు ప్రతి జిల్లా, తాలూకా కేంద్రాలలో, ప్రతి గ్రామంలో, వయోజన విద్యా కేంద్రాలను స్థాపించినప్పుడే నిరక్షరాస్యత నిర్మూలన కాగలదు. అట్టి పథకాన్ని ప్రభుత్వం చేపట్టవలసిన అవసరం. అవశ్యకతనే దెంతో కలదు.

భారతదేశ స్వాతంత్ర్యానంతరం దేశంలో అక్షరాస్యుల సంఖ్య 16 శాతం మాత్రమే. అది 30 శాతానికి పెరిగినది. ఈ పెరుగుదల పెరుగుతున్న జనాభాతో పోల్చితే తక్కువే.

ప్రస్తుతం భారతదేశంలో 70 శాతం ప్రజలు నిరక్షరాస్యులుగానే వున్నారు. స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు గడిచినప్పటికి నిరక్షరాస్యత నిర్మూలన త్వరితగతిన జరగకపోవడం అత్యంత విచారకరం.

నిరక్షరాస్యతా నిర్మూలనకు పాటుపడుతున్న స్వచ్ఛంద సంస్థలు, సాంఘిక సేవకులకు ప్రభుత్వం తగుసహాయం ప్రోత్సాహం ఇచ్చితీరిన చేయవలసిన అవశ్యకతవున్నది.

ప్రతి విద్యావంతుడు నిరక్షరాస్యుడైన తన తోటిమానవుని విద్యావంతునిగా మార్చవలసిన బాధ్యత వున్నది.

ఆలూరి రవీంద్ర,
వడ్డెపల్లి, వరంగల్

ఇన్‌స్పెక్టర్ విక్రం

"నిర్మాత వాజ్మూలం"

రాశిఫలం

23-4-1973 సోమవారం

శ్రీ ప్రమాదీచ చైత్ర బహుళ పంచమి సోమవారం. మూల. పూర్వాషాఢ నక్షత్రాలు. వృద్ధి, వ్యాపారులకు అనుకూలమయిన రోజు.

మేషం: సుఖమయిన రోజు. శ్రమపడకుండా పనులు నిర్వహిస్తారు. రావలసివున్న డబ్బు శ్రమలేకుండా చేతికి వస్తుంది. మనస్సును కలవరపెడుతున్న వ్యవహారాలు పూర్తిఅవుతాయి.

వృషభం: ఎంత సౌమ్యంగావున్నా, తగాదాలు వస్తాయి. ఆరోగ్యం బాగుండదు. ఈ కలవరంలో చాలా ముఖ్యమయిన పనులలో అవకతవకలు జరుగుతాయి. డబ్బు ఇబ్బందులెక్కువ.

మిథునం: అధికారులు మీకు సహాయంగా వుంటారు. మీరు తలపెట్టే ప్రయత్నాలు విరివిగా సాగుతాయి. వృత్తి, వ్యాపారాలలో పెంపు వస్తుంది. స్నేహితులతో ఖర్చు.

కర్కాటకం: మధ్యాహ్నానికిముందు డబ్బు సంబంధంలో తగాదాలు వస్తాయి. ఆ తరువాత చాలా సంతృప్తికరంగా గడుస్తుంది. పుస్తకాలు, బట్టలు కొంటారు. అందితన్నగా తమరు.

సింహం: డబ్బు సమస్యలు తగ్గుతాయి. పుస్తకాలు జాగ్రత్తగా కాపాడుకొనండి. రాజకీయాలలో అనుకూలత జరుగుతుంది. ఆహారం మొదలైన సౌకర్యాలు తృప్తిగా అమరుతాయి.

కన్య: సులభంగా ఏమీలు అవుతూవుండగా, అదురాలో సిద్ధము. అగౌరవకరమయిన ప్రయత్నాలు చేస్తారు. అయితే, వెంటనే సవరించుకొంటారు. వృత్తి ప్రోత్సాహకరం.

తులా: పట్టుదల పెట్టుకోకుండా వివాదాలు ఎదిరించుకొనండి. అధికారులు మొదలయినవారు మీ సమస్యలు తమ శోధిస్తారు. ఆరోగ్యం బాగుండదు. వృత్తిలో చిక్కులు.

వృశ్చికం: విజయవంతమైన రోజు. అసాధ్యమయిన పనులు మీకు సాధ్యమవుతాయి. అధికారులను దిక్కరించగలుగుతారు. కుటుంబంలో ఆనందంగా వుంటుంది.

ధనుస్సు: ఈ రోజు చాలా లాభదాయకంగా వుంటుంది. వ్యవహారాలలోపడిన డబ్బు. అస్తి మీ చేతికి వస్తుంది. కొందరు మిత్రులను భయపెడతారు. అయితే, భయంలేదు.

మకరం: బంధువులవల్ల ముఖ్యమయిన ఆలోచనలలో సహాయం లభిస్తుంది. శుభకార్యాలు సరిఅయిన నిర్ణయానికి వస్తాయి. అస్తి కొంటారు. కుటుంబంలో చాలా అనుకూలత వుంటుంది.

కుంభం: అసమర్థులైనవారి అసరా నమ్ముకొని పెద్ద వ్యవహారాలలో దిగితే నష్టపడతారు. వృత్తి, ఉద్యోగాలలో సంతృప్తికరంగా వుంటుంది. అకస్మాత్తుగా కీడు ఎక్కువ.

మీనం: పంపు కార్యాలలో ప్రాధాన్యం వహిస్తారు. వలుకుకుడి పెరుగుతుంది. ఇతర కుటుంబాల బాధ్యతలు పైనపడుతాయి. ఈ రోజు డబ్బు సమృద్ధిగా వుంటుంది. వృత్తిలో సంతృప్తి.

—"మిహిరశ్రీ"

లెబనాన్‌పై ఇజ్రాయెల్ కమాండో దాడులు

భద్రతా సంఘం ఖండన

న్యూయార్క్, ఏప్రిల్ 21— లెబనాన్‌పై కమాండో దాడులు జరిపినందుకు ఇజ్రాయెల్ ఐక్యరాజ్య భద్రతా సంఘం ఖండించింది.

అమాయక ప్రజల ప్రాణాలను తీసే, దౌర్జన్య చర్యలనుకూడా నిరసించే బ్రిటిష్-ఫ్రెంచి తీర్మానానికి అనుకూలంగా 11 దేశాలు ఓటు చేశాయి. వ్యతిరేకంగా ఎవరూ ఓటు చేయలేదు. అయితే నాలుగుదేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

లెబనాన్‌పై అన్ని సైనిక చర్యలను ఇజ్రాయెల్ వెంటనే విరమింపచేయాలని భద్రతాసంఘం కోరింది.

ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న జాపనీస్ నృత్యకారుల బృందం మొన్న న్యూఢిల్లీలో తమ దేశ జానపద నృత్యాలను ప్రదర్శించినప్పటి చిత్రం

"సోషలిజం వ్యతిరేక శక్తుల సవాల్‌ను ఎదుర్కొనండి"

అందుకు త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉండాలని ప్రధాని శ్రీమతి గాంధి హెచ్చరిక

దాందోరి (యు. పి.), ఏప్రిల్ 21— సోషలిజాన్ని వ్యతిరేకించే శక్తులు విసిరే సవాళ్ళను ఎదుర్కొనడానికి, సోషలిజంలో విశ్వాసంవున్న ప్రతి ఒక్కరూ ముందుకు రావలసిందని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ కోరారు.

"ప్రజాస్వామ్యంద్వారా సోషలిజం తీసుకురావడంలో మనకు విశ్వాసం వుంది. దానిని వ్యతిరేకించే శక్తులకు పూర్తి అవకాశాలు వున్నాయని అది అత్యంత కష్టమైన మార్గమని మనకు తెలుసు" అని ఆమె అన్నారు.

సోషలిస్టు భావాలుగల కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, సోషలిస్టు శక్తుల సమైక్యత సోషలిజం నిర్మాణాన్ని త్వరితం చేస్తుంది. కాని, ప్రతి దానికి కొంత మూల్యం చెల్లించవలసి వుంటుంది. సోషలిజం స్థాపనకు కృషి చేస్తున్న వారు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నవారు చేసినట్టుగానే త్యాగాలు చేయడానికి సిద్ధంగా వుండాలని ప్రధాని అన్నారు.

సోషలిజం నిర్మాణంలో పాల్గొనడానికి తిరిగి మనతో చేరడానికి 'సోషలిస్టు సోదరులు వస్తున్నందుకు హర్షం వెలిబుచ్చి, 'బయటివారు ఎవరైనా మనలో చేరితే, అందువల్ల మనకు కొన్ని ఇబ్బందులు కలుగుతాయి. వారికికూడా కొన్ని ఇబ్బందులు కలుగుతాయి. కాని వారు విశాల హృదయంతో కలసి పని చేయటానికి వస్తే ఇబ్బందులను అధిగమించగలము" అని, ప్రధాని అన్నారు.

అంతకు ముందు కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలోమాట్లాడుతూ, సోషలిజం అవసరాన్ని గురించి ప్రజల్ని ఒప్పించాలని, ఈవిషయంలో ప్రభుత్వంతీసుకొన్న చర్యలను వారికి వివరించాలని ప్రధాని కోరారు.

తరువాత బహిరంగసభలో ప్రసంగిస్తూ, అభివృద్ధివిరోధకులతోను, పెట్టుబడిదారులతోను జరుపుతున్న పోరాటంలో సహకరించవలసిందని శ్రీమతి గాంధి ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ప్రభుత్వం తీసుకొన్న చర్యలవల్ల, పేదరికం, నిరుద్యోగం తగ్గించడానికి మార్గం ఏర్పడుతుందని ప్రధాని చెప్పారు.

"ఆహారం, వస్త్రాలు, వసతి: ఉపాధి ప్రతి ఒక్కరికీ కల్పించాలి, జీవితావసరాలు చౌకగా లభ్యమయ్యేటట్టు చూడాలి ఇందుకు సోషలిజం నిర్మాణంలో ఎదురయ్యే ఇబ్బందులను తొలగించడంలో అందరూ సహకరించాలని అమె కోరారు.

అందరికీ ప్రాథమిక హక్కులు

గోరఖ్‌పూర్, ఏప్రిల్ 21— తనను నియంత అని పిలిచినప్పటికీ, రాజ్యాంగంలో పొందుపరచిన ప్రాథమిక హక్కులు కొద్ది మంది భాగ్యవంతులకుగాక, లక్షలాదిమంది ప్రజలు అనుభవించేటట్టు చూడడానికి తాను దీక్షతో వున్నానని శ్రీమతి గాంధి నేడిక్కడ ప్రకటించారు.

ఇక్కడి పెద్ద బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ఈ విషయంలో కొద్దిమంది అదృష్ట వంతులకు అన్యాయం జరిగినా తాను లెక్క చేయనని శ్రీమతి గాంధి అన్నారు.

సోషలిస్టుపార్టీ కార్యకర్తలచే నల్లజండాల ప్రదర్శన

ప్రధాని ఇక్కడకు వచ్చిన సందర్భంలో నల్ల జండాల ప్రదర్శన జరపగా పోలీసులు 28 మంది ఎస్. పి. ఎస్. ఎస్. పి. కార్యకర్తలను అరెస్టు చేశారు.

ప్రధానికి, ధరల పెరుగుదలకు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు.

మూడవ వేతన నిర్ణయసంఘం సిఫారసులకు వ్యతిరేకంగా సుమారు వెయ్యిమంది, రైల్వే కార్మికులు ప్రదర్శన జరిపారు.

మద్రాసులో నలుగురి అరెస్టు

మద్రాసు, ఏప్రిల్ 21— దొంగ పది రూపాయల నాణెములు కలిగివున్నందుకు స్థానిక పోలీసులు నేడు నలుగురిని అరెస్టు చేశారు.

39.2 కోట్ల ఖర్చుతో అల్యూమినం ప్లాంటు

మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ రంగంలో ప్రారంభం

కోర్బా, (ఎం. పి) ఏప్రిల్ 21— అల్యూమినం ఉత్పత్తులకు కావలసిన ముడి ఎదార్థం అల్యూమిన తయారుచేయడానికి సంబంధించి 39.20కోట్ల వ్యయంతో ప్రభుత్వరంగంలో భారత అల్యూమినియం కంపెనీ నెలకొల్పిన అల్యూమినం ప్లాంటుకు కేంద్ర ఉక్కు గనుల శాఖమంత్రి శ్రీ మోహన కుమారమంగళం నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

దేశ పారిశ్రామికాభివృద్ధిలో అల్యూమినం ఉత్పత్తి కొత్త అధ్యాయాన్ని సృష్టిస్తుందని ఆయన అన్నారు.

ఈ ఫ్యాక్టరీలో రోజుకు రెండువేలకు టన్నుల అల్యూమిన ఉత్పత్తిచేస్తారు. ఇది లక్ష టన్నుల అల్యూమినం ఉత్పత్తి చేయడానికి సరిపోతుంది.

బంకా ఉప ఎన్నికలో కాంగ్రెసు ఓటమి

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా లేఖపై వ్యాఖ్యకు శ్రీ శర్మ నిరాకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21— బీహార్‌లో సి. పి. ఐ. తో ఎట్టి ఒప్పందమయినా అర్థ హత్యా సదృశమేనని కేంద్రనాయకత్వాన్ని హెచ్చరిస్తూ రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్ మిశ్రా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శర్మకు వ్రాసినట్టు చెప్పబడుతున్న లేఖ విషయమై వ్యాఖ్యానించడానికి శ్రీ శర్మ నిరాకరించారు.

బంకా పార్లమెంటరీ ఉప ఎన్నికలో ప్రచారానికి బాధ్యత వహించిన శ్రీ మిశ్రా పార్టీ ఓటమిపై అంతరాలను వివరిస్తూ కాంగ్రెస్ ఓడిపోవడానికి సి. పి. ఐ. ప్రధాన కారణమన్న వైఖరిని వ్యక్తపరచినట్టు తెలుస్తున్నది.

ఇండియాతో చర్చలకు పాకిస్తాన్ సంసిద్ధత

ఢాకా అధికారుల మౌనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21— భారత, బంగ్లాదేశ్ ప్రతినిధులను అభ్యర్థించాలన్న నిర్ణయంపై పాకిస్తాన్ ప్రభుత్వంనుంచి పూర్తి ప్రకటన వచ్చేవరకు వ్యాఖ్య చేయబోమని ఢాకా అధికారులు చెప్పారు.

అయితే పాకిస్తాన్ ప్రధాన ప్రతిపాదనను తెలిపినా తిప్పించింది. వాస్తవాలను విస్మరిస్తున్నదని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

పాకిస్తాన్ వాస్తవాన్ని విస్మరించినంత కాలం పరిష్కారం సాధ్యం కాబోదని వీరు వ్యాఖ్యానించారు.

భారత, బంగ్లాదేశ్ ప్రతిపాదనలిచ్చిన ప్రసంద కాంతి సంఘం అభినందనలు తెలిపింది.

సంఘం అభిప్రాయాలను శ్రీమతి గాంధికి, ముజిబుర్ రహమాన్‌కు పంపినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలో సూపర్ పవర్ థర్మల్ కేంద్రం

కేంద్రం సంకల్పం

మద్రాసు, ఏప్రిల్ 21— ఒక్కొక్కటి కనీసం వెయ్యి మెగావాట్ల ఉత్పత్తి శక్తిగల అయిదు 'సూపర్' పవర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను నెలకొల్పాలని కేంద్రం తలపెట్టినట్టు కేంద్ర విద్యుదుత్పత్తి మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

ఇందులో ఒకటి ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తారు.

బొగ్గుగనుల ప్రాంతాలలో ఈ కేంద్రాలను నెలకొల్పుతారని అయన చెప్పారు.

ఏప్రిల్ 24న సుప్రీంకోర్టు తీర్పు

ప్రాథమిక హక్కుల సమస్యపై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21— ప్రాథమిక హక్కులను కుదించే అధికారం పార్లమెంటుకు లేదని పవార్ చేసిన దాఖలుచేసిన రిట్ పిటిషన్లపై సుప్రీంకోర్టు ఏప్రిల్ 24వతేదీన తీర్పు ఇస్తుంది.

వరంగల్లు జిల్లాలో ఆహారదాన్యాల కొరత

రేట్లు విపరీతంగా పెరిగిపోతున్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, ఏప్రిల్ 22— జిల్లాలో ఆహార పరిస్థితి దినదినానికి విషమరూపం దాలుస్తున్నది. గత రెండు సంవత్సరాలలో వరి పంటలు, మెట్ట పంటలు పండకపోవడంతో జిల్లాలో ఆహార పరిస్థితి అతి క్లిష్టంగా తయారై నదని అధికారులు అంటున్నారు. అయితే, ఆహార సమస్యా పరిష్కారానికి ప్రభుత్వం ఏదర్యాదా తీసుకొంటున్నదో తెలియడంలేదు.

ఆహార దాన్యాల ధరలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతున్నాయి. గతసంవత్సరం ఇదే కాలంలో క్వింటాల్ బియ్యం రు. 130 లు వుండగా, ఈ సంవత్సరం రు. 170లకు అమ్ముతున్నారు సన్నపు రకాలు 50శాతం పెరిగినవి. నూనెధర కిలోకు గత ఏడాది ఏప్రిల్‌లో నాలుగు రూపాయలువుండగా ఈ సంవత్సరం ఎడున్నరకు పెరిగినది. అంటే 75 శాతం ఎక్కువైంది.

అధిక ధరలవలన మధ్య తరగతి-పేద వర్గాలవారు దాదాపు ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది.

ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు ఆహార దాన్యాల రవాణాను నిషేధించడం వల్ల తిండి గింజలకు కొరత ఏర్పడడమే కాక వాటి ధరలు విపరీతంగా పెరిగిపోవడం, కొనుగోలుకు సన్నగిల్లడం వంటివి ప్రజలు అనుభవిస్తున్నారు.

ఆహార దాన్యాల రవాణా నిషేధాలవల్ల చెక్‌పోస్టులవద్ద వున్న అధికారులు లంచగొండితనానికి అలవాటుపడినట్టు కూడా అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆంధ్ర ప్రాంతం జిల్లాలనుంచి వ్యాపారులు బియ్యం దొంగరవాణా చేస్తున్నారు. అయినా వారు తమ ఖర్చులు, రవాణా చార్జీలు మొదలైనవాటిని చూసుకొని 50 శాతం లాభమీద అమ్ముతున్నారు.

సివిల్ సప్లయీస్ శాఖాధికారులు ప్రజలకు ఆహార దాన్యాల సరఫరా విషయంలో తగిన శ్రద్ధ వహించడంలేదు.

వరంగల్లు జిల్లాకు నెలకు రెండు వందల క్వింటాళ్ల బియ్యాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే, ఈకోటా ఒక్క పట్టణానికే సరిపోదని అధికారులు అంటున్నారు గత సంవత్సరం ఇదే కాలంలో జిల్లాకు వెయ్యి క్వింటాళ్ల కోటావున్నది.

ఆహార దాన్యాలు దొరకవున్నాయని అంటూ ప్రభుత్వం కోటాను తగ్గించడంలో అర్థంలేదని ఇటీవల సమావేశమైన వరంగల్లు జిల్లాఎమిపిల్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు విశదీకరించారు.

జిల్లా జనాభా 15 లక్షలపైగా వుంటుంది దరిదాపు 12వందల గ్రామాలకు గ్రామానికి బస్తాచొప్పున సరఫరాచేసినా 3600 బస్తాలు కావలెను. ప్రభుత్వం వెంటనే ప్రస్తుత కోటాను రెండువేల క్వింటాళ్ళకు పెంచవలెనని జిల్లా సమితి ఎకగ్రీవంగా తీర్మానించినది.

కరవువిపరీత పనులు దాదాపు పూర్తికావచ్చాయి గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశం సన్నగిలినది.

కొత్త పంట ఆహార దాన్యాలు రావడానికి అయిదు నెలల కాలం వున్నది. అప్పటివరకు తొలకరిలో వర్షాలు కురిసేవి. అటువంటప్పుడు ప్రభుత్వం వరంగల్లు జిల్లాకు ఇంకా పెద్ద మొత్తాలు కేటాయించవలసిన అవసరం వున్నది.

పేద గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన దాని అవసరం. లేకుంటే గ్రామాలలో దొంగతనాలు, దోపిడీలు జరిగే అవకాశం వున్నది. శాంతి భద్రతలను కాపాడడం ప్రభుత్వానికి సమస్య కాగలదు

చిన్న కమతాల రైతుల వద్ద తినడానికి దాన్యంలేదు. పెద్ద కమతాల రైతులు చీకటి బజారులో ఆహార దాన్యాలు కొంటున్నారు. దాదాపు మంది పెద్ద కమతాల రైతులు తమ పాలేర్ల సంఖ్యను ఒకటించి రెండు వందల వరకు తగ్గించివేశారు.

ఆహార దాన్యాల కొరతవలన గ్రామాలలో దాన్యాలు దొరకని కారణంగా దాదాపు మంది గ్రామీణ పేదకూలీజనం ఇతర జిల్లాలకు వలసపోతున్నారు. వరంగల్లు జిల్లా నుంచి గత సంవత్సరం, ఈ సంవత్సరం దరిదాపు 50 వేల మందికిపైగా వలసపోయినట్టు అంచనా.

ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వం ఆహార దాన్యాల సరఫరాను ఎక్కువ చేయాలని, కరవు నివారణ పనులకు ఇంకా పెద్ద మొత్తాలను కేటాయించవలెనని ప్రజలు కోరుతున్నారు.

ప్రధానోపాధ్యాయుల సమస్యలు

గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్‌కు మెమొరాండం

హైదరాబాదు, ఏప్రిల్ 22— చిరకాలంగా అపరిష్కృతంగా పరిష్కరించవలసివున్న హెడ్మాష్టర్ల సమస్యలను పరిష్కరించాలనికోరుతూ రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ హెచ్. పి. సరీన్‌కు ఆంధ్రప్రదేశ్ హెడ్మాష్టర్ల సంఘం తరపున ఒక ప్రధానోపాధ్యాయుల ప్రతినిధివర్గం ఒక విజ్ఞాపనపత్రం అందచేశారు.

కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ పి. రుక్మాంగ రావుతో సహా సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. ఆదినారాయణ, కార్యదర్శి శ్రీ వి.వి. సుబ్బారావు మరి ముగ్గురు సభ్యులు శ్రీ సరీన్‌ను కలుసుకున్న ప్రతినిధివర్గంలో వున్నారు.

డ్యూటీ అలవెన్సు పెంచాలని, పెంపు నిబంధనలకు అనుగుణంగా పెకండరీ పాఠశాలల హెడ్మాష్టర్లను నెలపులేని ఉద్యోగులుగా పరిగణించాలని, ప్రత్యేకమైన స్కేల్స్, సెలెక్షన్ గ్రేడు ఇవ్వాలని వారి కోరికలు

గ్రుడ్ల ఎగుమతిదార్ల సభ

వీరవాసరం, ఏప్రిల్ 22 — ఆంధ్ర రాష్ట్ర గ్రుడ్ల ఉత్పత్తి, ఎగుమతిదార్ల సంఘం సర్వసభ్య సమావేశం ఎర్రమంచి గోదావరి జిల్లా భీమవరంలో 26 వ తేది మధ్యాహ్నం రెండుగంటలనుంచి జరుగుతుందని అధ్యక్షులు శ్రీ అదిరెడ్డి అప్పారావు తెలియచేశారు.

టెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో వి ప్రభుత్వ కేటిల్‌కం డైరీ ఫారమునకు మరియు (2) ప్రిన్సిపాల్ స్కూలు ఆఫ్ యానిమల్ రిప్రొడక్షన్, మండపేట (3) డైరీ స్టాకు ఆఫీసరు సెంట్రలైజ్డ్ పేమెంట్ కలెక్షన్ సెంటరు రాజానగరం వారికి 1973-74కు కావలసిన ఎఱువుల దాన సప్లయి చేయుటకు సీలువేసిన టెండరు ఏ 28-4-1973 మధ్యాహ్నం 3-00 గంటల వరకు సూపరింటెండెంటు కాటిల్‌కం డైరీ ఫారం కాకినాడ వారి ఆఫీసులో అంగీకరింపబడును. పదవ టెండర్లు అదే రోజున 3-30 గంటలకు అందరి సమక్షములో తెరువబడును.

ఈ టెండరుకు సంబంధించిన ఫారములు షెడ్యూలు మరియు ఇతర వివరములు రు. 5-15 లకు రొక్కంగా గాని, మనియార్డరుద్వారా గాని చెల్లించి ఈ దిగువ ఆఫీసు నుంచి 27-4-73 సాయంత్రం 3-00 గంటలలోపుగా పొందవచ్చును

ఇంకా ఏవిషయాలు ఈ దిగువ ఆఫీసు నుండి ఆఫీసు పనిచేయు సమయములు దు పొందవచ్చును.

కె. వి. రమణారెడ్డి,
సూపరింటెండెంట్,
కేటిల్‌కమ్ డైరీ ఫారము,
కాకినాడ.

టెండరు నోటీసు

దిగువ తెలియుపర్చబడిన స్టాక్సు సప్లయి చేయుటకుగాను, సీలువేసిన టెండర్లు అప్రూవుడ్ గవర్నమెంటు కంట్రాక్టర్ల నుంచి భారత రాష్ట్రపతి తరపున డి ఆఫీసర్ కమాండింగ్, ఫెక్టరీ క్లెయిమింగ్ సర్కిల్, ఎయిర్ పోర్టు స్టేషన్, హకింపేట, సికింద్రాబాద్-500014 (ఆంధ్ర. వారిచే 31-3-1974 వరకు కొరబడుచున్నవి:

స్టోర్సుయొక్క వివరము	యూనిట్ వెల	ఎన్నెస్టుమనీ	సెక్యూరిటీ డిపాజిట్
	రు.	రు.	రు.
పెయింట్ ఫినిషింగ్ హైగ్లోస్ అల్యూమినియం స్పెసిఫికేషన్ డి. టి డి. 772 తిన్నర్ యాంటీ చల్ స్పెసిఫికేషన్ డి ఇ ఎస్. 1216 సి. (గ్రూపు.)	23.000/-	400/-	1610/-
పెయింట్ జనరల్ పర్పస్ బ్రషింగ్ అల్ షేడ్స్ స్పెసిఫికేషన్ డి. ఇ. ఎస్. 1052 ఏ. పేస్టు కాటన్ స్పెసిఫికేషన్ డి. ఇ. ఎస్ 1130 గ్రేడ్-I నాకి నెట్ సోడా వాషింగ్ సోప్ నాట్ (గ్రూపు.II)	30.000/-	600/-	2100/-

సఫారిన్ బార్స్
అసిడ్ సల్ఫ్యూరిక్
(బ్యాటరీలకు)

2. కావలసిన స్టాక్సు సమారు మొత్తము, సివియర్ లాగిస్టిక్ ఆఫీసర్, ఫైటర్ క్లెయిమింగ్, ఎయిర్‌పోర్టు స్టేషన్, హకింపేట నుంచి 27-4-1973 తదుపరి 10-5-1973 వరకు ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా రు. 0.750 లు మరియు రు. 1330 లు మధ్య పొందవచ్చును టెండరు దారులు, ఎన్నెస్టుమనీ నగదుగానూ లేక రేకన్నియిజు అయిన ఎస్కాంకునుండి అయినా డిపాజిట్ బిల్ కాలపరిమితిద్వారా ఈ స్టాకు యొక్క సివియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుకు డిపాజిట్ చెయ్యాలి ఎన్నెస్టుమనీ రిజిస్టు. 73-74 సంవత్సరానికు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికెట్ సలుపచేసి దానిపై పరిమాణముయొక్క పేరు అంటించబడిన సాక్సు కాంపిలేట్ ఎవో టెండర్లు ఈ స్టాకు యొక్క అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చే ఆమోదించబడును.

3. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెటు, ఎన్నెస్టుమనీ రశీదు లేకుండా చేరిన టెండర్లు అంగీకరింపబడవు.

4. సాక్సుయొక్క కాంపిల్సు తెలియుపర్చబడిన స్పెసిఫికేషన్‌కు అనుగుణంగా వుండాలి

5. పిడి పిడి అయితనులకు టెండర్లు అంగీకరింపబడవు.

6. టెండర్లు 11-5-73 తేదీ రు. 10-30 లకు అప్పటికి హాజరు అయిన టెండరుదారు సమక్షములో తెరువబడి తెలియుపర్చబడిన రేట్లు బయటకు చదువబడును. ఏ కారణము చూపకుండానే అతి తక్కువ టెండరుకు లేదా ఏ టెండరునైనా ఆమోదించు మరియు నిరాకరించుటకు కాంపిటెంట్ ఫైనాన్షియరీ అథారిటీ తమకు తాముగా హక్కుకలదు

తేజ్‌పూర్ పట్టణంలో నిరవధికపు కర్ఫ్యూ

గౌహతి, ఏప్రిల్ 21— ఇక్కడకు 150కిలోమీటర్ల దూరంలోగల తేజ్‌పూర్‌లో రెండు గ్రూపుల మధ్య భాషా సంబంధమైన కలహాలు జరగడంతో నిరవధిక కర్ఫ్యూ విధించారు.

వారిలో వర్గానికి చెందిన కొందరు "కోర్కెల దినం" సందర్భంగా జరిపిన ప్రదర్శనపై ప్రత్యర్థివర్గానికి చెందిన వారు ఒక కాలేజి హాస్టల్ నుంచి రాళ్ళతో దాడి చేయడంవల్ల ఈ కలహాలు ప్రారంభమయ్యాయని తేజ్‌పూర్ పోలీసులు పేర్కొన్నారు.

ఈ కొట్లాటలలో 20 మందికి గాయాలు తగిలాయని, పెక్కుమందిని అరెస్టు చేశామని డిప్యూటీ పోలీసు కమిషనర్ తెలిపారు పది ఇళ్లు కూడా తగులబడి పోయాయని ఆయన అన్నారు.

పట్టణంలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నప్పటికీ, పూర్తిగా అదుపులో వుందని ఆయన తెలిపారు.

పట్టణమంతటా పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

ధవళేశ్వరం పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపు కార్మికులు

జనవరి 12 నుంచి మార్చి 11 వరకు పూర్తి జీతమివ్వాలని విజ్ఞప్తి

రాజమండ్రి, ఏప్రిల్, 21— ప్రత్యేకాంధ్రోద్యమం సందర్భంగా ధవళేశ్వరంలోని పి. డబ్ల్యు. డి. వర్క్‌షాపును అధికారులే మూసివేసినందున కార్మికులు జనవరి 12 నుంచి మార్చి 11 వరకు తమ విధులకు హాజరు కాలేకపోయారని, కనుక వారికి ఆ కాలంలో పూర్తివేతనాలు ఇవ్వాలని మాజీమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నేడు శ్రీ సరీన్‌కు విజ్ఞప్తి చేశారు.

చెయ్యని తప్పులకు వారు ఇబ్బందుల పాలవుతున్నారని ఆయన అన్నారు.

విజయవాడ కాల్పులపై న్యాయ విచారణ కొనసాగింపు

మచిలీపట్నం, ఏప్రిల్ 21— విజయవాడలో అజాబాహోటల్ వద్ద, విజయటాకీస్ వద్ద జనవరి 21వ తేదీన జరిగిన పోలీస్ కాల్పులకు సంబంధించి ఇందరు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఎం. కోదండరామిరెడ్డి విచారణ జరుపుతున్నారు.

ఈ విచారణ ఈ నెల 24వ తేదీన విజయవాడ సబ్ కలెక్టరు కార్యాలయంలో కూడా కొనసాగుతుంది.

తాత్కాలిక ఉపాధ్యాయులు సర్వీసులో కొనసాగింపు

హైదరాబాద్, ఏప్రిల్ 21— అన్ని యాజమాన్యాలక్రింద పని చేస్తున్న అర్హులయిన, అర్హత లేని తాత్కాలిక ఉపాధ్యాయులను వచ్చే వేసవి సెలవలలో కూడా కొనసాగివ్వాలని, ప్రభుత్వం నేడు అదేశించింది.

సౌత్ ఈస్టర్న్ రైల్వే టెండర్లు

తూర్పు రైల్వేయొక్క కొత్తవలస-కిరండుల్ సెక్షన్‌పై దాచేలివద్ద ఓవర్‌బ్రిడ్జ్ యార్డులు సంబంధించి దాచేలివద్ద స్టాఫ్ క్వార్టర్లు, సర్వీసు బిల్డింగు నిర్మాణమునకు మరియు మిసిలేనియస్ వర్క్సుకు సీలువేసిన టెండర్లు (టెండరు నోటీసు నెం. 1/BC/DCE/WAT/72) కోరబడుచున్నవి.

ఎనులయొక్క సుమారు విలువ రు. 8,75,000/-. ఎర్నెస్టుమనీ మరియు సెక్యూరిటీ డిపాజిట్ రు. 17,500/-.

టెండర్లు దిగువ సంతకముదారుని కార్యాలయమునందు 17-5-73 తేదీ గం॥ 15.00ల వరకు తీసుకోబడి తిరిగి అదేరోజు గం. 15.30 లకు తెరువబడును.

టెండరు డాక్యుమెంట్ల కొరకు రు. 10/- (వాపసు చేయబడనది) రైల్వే డివిజనల్ పే మాస్టర్, వాల్తేరు అర్. ఎస్. వారికి వ్యక్తిగా లేక మనీ ఆర్డరు ద్వారా చెల్లించి అందుమీదట పొందిన రశీదుదాఖలు చేసి, దిగువ సంతకము దారుని కార్యాలయము నుండి 16-5-73 తేదీవరకు ఆఫీసు పనిచేయు ఏరోజునైనా పొందవచ్చును.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్.
(కన్‌స్ట్రక్షన్) వాల్తేరు.

బ్రహ్మాండమైన పాప్యులారిటీ పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు

మొదటి బహుమతి: ఒక స్కూటరు వెస్పా లేక అల్విన్ రిఫ్రిజిరేటర్. రెండవ బహుమతి: ఒక టేపు రికార్డరు లేక ఆటోమాటిక్ కెమెరా. లేక రేడియో గ్రాం. మూడవ బహుమతి: (100) కామెట్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వర్డ్సు ట్రాన్సిస్టర్లు ధర: రు. 260/-. నాల్గవ బహుమతి: (10) కామెట్ జూనియర్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వర్డ్సు ట్రాన్సిస్టర్ ధర: రు. 240/-.

మీరు చేయవలసినది ?

4 (నాలుగు) నుంచి 19 (ఎందొమ్మిది) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డంగా అయితే మూలగా ఎటు కూడినా మొత్తము 46 (నలభై ఆరు) వచ్చునట్లు ఒక అంకను ఒకేసారి వాడి పై గడులను పూరించవలెను.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీ ఫీజులేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 7-5-73 ఫలితం తేదీ: 10-5-73

2 నుంచి 17 వరకుగల అంకెలువాడిన సహాయముకొరకు 33 మొత్తంగల సమానాలు

12	7	0	11
2	17	14	5
10	4	3	18
9	10	15	6

పోటీకి నిబంధనలు: (1) పాడా కాగితము ఉపయోగించాలి. (2) పవరణలు, దిద్దులు, కటింగులుకల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము భాయమైనది మరియు కట్టుబడ్డముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలయొక్క క్రమము మా ఆఫీషియల్ పీట్లు సొల్యూషన్‌తో పరిపోల్చి బిచ్చితంగా చూడబడును. నగదుగా బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి: (1) ఆఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి: (1) పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమానంగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి: (100) మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) నాల్గవ బహుమతి: డ్రాలో ప్రమోటరుకు సంతృప్తిపిచ్చిన పది (10) ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారికి పదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్, తత్సంబంధమైన ఫీజు, చెల్లించవలయును. (10) 3వ మరియు 4వ బహుమతి గెలుపొందినవారు కూడా పైన తెల్పిన ఖర్చులతోకూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు మరలకు లోబడి వుండాలి. (11) వలితములు పొందుటకు 45 పైసల పోస్టలు స్టాంపులు పంపాలి. (12) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (13) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయాలి. (14) కటింగ్ లేక విభిన్నపర కాపీ తవివ్యక్తులో ఉపయోగార్థము ఉంచుకోండి. అభిరుచిదీ మార్చుటకు ప్రమోటరుకు హక్కుకలదు.

Controller Contest:

Glamour Traders,

G. P. O. Box 1295 DELHI-110003

కర్నూలు సమితికి రిగ్గు కేటాయింపుకై అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఏప్రిల్ 22— తీవ్రమైన మంచినీటికొరత ఏర్పడిందని జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. అంజిరెడ్డి జిల్లా కలెక్టరుకు అందజేసిన ఒక మెమొరాండంలో పేర్కొన్నారు.

దింబంకూపుకు చెందిన శ్రీ ఎం. ఎల్. రెడ్డి, దిగువపాడుకు చెందిన శ్రీ రామకృష్ణారెడ్డి కూడా జిల్లా కలెక్టర్‌కు మెమొరాండమలు సమర్పించారు.

ఎండిపోయిన కొండలపై ఆహారధాన్యాలను సప్లయచేయాలని శ్రీయుతులు కె. శ్రీనివాసరావు, మహమ్మద్ గౌసి జిల్లా కలెక్టర్‌కు ఒక మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

కర్నూలు, డోన్, నంద్యాల, ఆదోని తాలూకాలలోని కొన్ని 'కేంద్రాలపై' ఎక్సైజ్ అధికారులు దాడిజరిపి 451 లీటర్ల నాటుసారాను, తయారీ సామాగ్రిని స్వాధీనపరచుకొన్నారు. 19 మంది వ్యక్తులను కస్టడీలోకి తీసుకున్నారు.

సూపరింటెండెంటు శ్రీ కె. వెంకటరెడ్డి, ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. కృష్ణయ్య సహాయంతో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మహమ్మద్ అబ్దుల్ సమీద్ ఖాన్ ఈ దాడులను నిర్వహించారు.

పాకిస్తాన్ ప్రకటన భారత ప్రభుత్వంచే పరిశీలన

న

ఉత్తర వియత్నాంచే యుద్ధ విరమణ ఉల్లంఘన

సోవియెట్ యూనియన్, చైనా తదితర దేశాలకు అమెరికా హెచ్చరిక

వాషింగ్టన్, ఏప్రిల్ 22— ఇండో-చైనా యుద్ధ విరమణ ఒప్పందాలను ఉత్తర వియత్నాం పెద్దఎత్తున ఉల్లంఘిస్తున్నదని అమెరికా, సోవియెట్ యూనియన్, చైనా, వియత్నాంపై అంతర్జాతీయ మహాసభలో పాల్గొన్న దేశాలను హెచ్చరించింది.

జనవరి 27 వియత్నాం ఒప్పందంతో సంబంధం గల 12 దేశాలకు అమెరికా, దౌత్యస్థాయిలో ఒక లేఖ పంపినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అమెరికా యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నదని ఆరోపిస్తూ ఈ నెల మధ్యలో ఉత్తర వియత్నాం పంపిన లేఖకు జవాబుగా అమెరికా ఈ లేఖ పంపినట్టు ఆయన వెల్లడించారు.

అమెరికా దక్షిణ వియత్నాంకు అక్రమంగా ఆయుధాలు సరఫరా చేస్తున్నదని, సైనిక స్థావరాల నిర్మాణంపుకు వివరం చెందినదని, ఉత్తర వియత్నాం హార్బర్ల నుంచి మందు పాతరలు తొలగించడంలో విఫలంపొందినదని కంబోడియా, లావోస్ లపై పెద్దఎత్తున బాంబింగ్ జరుపుతున్నదని ఉత్తర వియత్నాం ఆరోపించింది.

ఉత్తర వియత్నాం ఆరోపణలను అమెరికా ఖండించింది. లావోస్, కంబోడియాలలో ఉత్తర వియత్నాం జరిపిన యుద్ధ విరమణ ఉల్లంఘనకు సంబంధించి జాబితా విచ్చింది.

కంబోడియా యుద్ధం

ఉత్తర వియత్నాం సేనలు, కంబోడియాలోని కమ్యూనిస్టు దళాలు నాంపెన్ పైపు ముందుకు చొచ్చుకువివచ్చినవి. ఇవి నాంపెన్‌కు 18 కిలోమీటర్ల దూరంలో వున్నవని ఇక్కడకు అందిన సమాచారంవల్ల తెలుస్తున్నది.

సీమ్‌రేప్ పట్టణంలోవున్న ప్రభుత్వ సైన్యాలు, శత్రుసేనల ఒత్తిడి ఫలితంగా అక్కడినుంచి తప్పుకోనవలసి వచ్చింది.

నాంపెన్‌కు ఈశాన్యంగా బసాన్ నది ప్రాంతంలో కమ్యూనిస్టు దళాలు విశాల భూభాగాన్ని ఆక్రమించుకున్నవి.

విప్లవ ప్రభుత్వం ఆరోపణ

సైగాన్, ఏప్రిల్ 22— ఉత్తర వియత్నాం, విప్లవ ప్రభుత్వాలపై విందలు మోపాలన్న దురుద్దేశంతో శెనడా రాయబారి బ్రైబ్ గాన్ మొసలి కన్నీరు విడుస్తున్నారని విప్లవ ప్రభుత్వం ఉన్నతాధికారి ఒకరు ఆరోపించారు.

ఏప్రిల్ ఏడవ తేదీ హెలికాప్టర్ ప్రమాదం దర్యాప్తుకు సంబంధించి అంతర్జాతీయ పర్యవేక్షక సంఘం దర్యాప్తు గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు.

"ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం అణచివేతను నిరోధిస్తాము"

హైదరాబాద్‌లో శ్రీ లచ్చన్న స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం పాటు పడుతున్నాము. మరికొందరు కాంగ్రెసు నాయకులు కలసి ఉద్యమం అణచివేతకు జరుగుతున్న ప్రయత్నాలను నిరోధించగలమని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ జి. లచ్చన్న ప్రకటించారు.

ఇటీవల ఆంధ్రలో వచ్చిన మహోద్యమం లాంటి ఉద్యమం తిరిగి రావడం అన్నది స్వతస్సిద్ధంగానే జరగాలని అన్నారు.

తెలంగాణా ప్రజాసమితి నాయకులతో సమావేశం జరిగిన అనంతరం విలేకరులు సమీపించి మాట్లాడుతూ, శ్రీ లచ్చన్న ఆలా వివరించారు. సమావేశం తీర్మానాన్ని విడుదల చేసేందుకు ఆయన ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు చెందిన ప్రత్యేక రాష్ట్రవాదులు ఉమ్మడి లక్ష్యమైన రాష్ట్ర విధానానికి సంయుక్తంగా కృషిచేయాలని అవకాశాలను పరిశీలించడానికి శ్రీ లచ్చన్న, శ్రీ యజ్ఞ నారాయణ తదితర ఆంధ్రనాయకులు ప్రయత్నిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన పదహారు సంవత్సరాల అనంతరం కూడా ఆంధ్ర తెలంగాణా ప్రజల హృదయాలు కలవడం లేదని తమకు అన్యాయం జరుగుతున్నదని తెలంగాణావారు, ఆంధ్రులు తాము రెండవ తరగతి పౌరులుగా పరిగణింపబడుతున్నామని భావిస్తున్నారు గనుక వారు సహోదరులుగానే విడిపోవడం శ్రేయస్కరమని శ్రీ లచ్చన్న అన్నారు.

రాష్ట్ర విభజన కోరుతున్న శ్రీ చెన్నారెడ్డి తదితర నాయకులను కలుసుకోవాలని ఎందుకు కోరడంలేదని అడుగగా రాష్ట్ర విభజన మినహా మరేమి కోరని వారినే తాము కలుసుకోవడానికి విశ్వసించినట్టు ఆయన తెలియజేశారు.

తీర్మానాలను విడుదలచేసే సందర్భంలో శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ తుమ్మల చౌదరి, బి. సత్యనారాయణరెడ్డి, రఘువీరరావు, నరసింహారెడ్డి, ఎస్. హరి, ఇ. పి. పద్మావతిగారుకూడా వున్నారు.

రాష్ట్ర విభజన మినహా మరేమి రెండు ప్రాంతాలవారిని సంతృప్తిపరచజాలదని ఆ తీర్మానంలో ఉద్ఘాటించారు.

మాజీ ముఖ్య మంత్రులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పి. వి. నరసింహారావు కూడా విమర్శించారు.

ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి గమనించలేదని శ్రీ లచ్చన్న విమర్శించారు.

"ఇదేనా ప్రజాస్వామ్యం" అని ఆయన ప్రశ్నించారు.

ఆంధ్రప్రదేశ్ అన్నది ప్రధానమంత్రి స్వంత ఆస్తికాదని. ఏదో ఒక నాటికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అన్నది ఏర్పడక తప్పదని అంటూ శ్రీ లచ్చన్న కలా వ్యాఖ్యానించారు.

"మేము ఎవరి దాబుగాడి సొమ్ము అయిన అడుగుతున్నామా?

"ఆంధ్రప్రదేశ్ అన్ని సమగ్ర రాష్ట్రమే కొనసాగితే, ప్రజాప్రభుత్వమే కొనసాగితే మంత్రివర్గంలో చేరేవారిలో ఎంతమంది పదేపదేగా పుంటారో చూస్తాను" అని స్వతంత్రపార్టీ నాయకుడు అన్నారు.

శ్రీ తెన్నేటి సర్వులు అరెస్టులను గర్హిస్తూ ఒక తీర్మానం చేశారు. అరెస్టు చేయడం రెచ్చగొట్టే చర్య అని ఆ తీర్మానంలో వుంది.

హైదరాబాద్‌లో ఆర్.టి.సి. కార్మికుల ప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— ఆర్.టి.సి. వర్కర్స్ యూనియన్ చేసిన విజ్ఞప్తిపై దాదాపు రెండువేలమంది కార్మికులు విన్నర్ పాయింట్ నుంచి రాజభవన్ వరకు ఊరేగింపుగా వెళ్ళి గవర్నరుకు ఒక మెమొరాండం అందజేశారు.

1972 డిసెంబర్ 29వ తేదీన కార్మికులు ఒక రోజు సమ్మె చేసిన తరువాత, ప్రభుత్వం లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీలపై సమ్మె తొలగిపోయింది. అయితే బస్సులలో టికెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిని పట్టుకునే విషయంలో సంచార న్యాయస్థానాలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం హామీనుకూడా అమలు చేయలేదు అని యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ రామ మోహనరావు, రాజభవన్ వద్ద కార్మికుల ఉద్దేశించి ప్రసంగిస్తూ చెప్పారు.



పూనాజిల్లాలో దుర్భిక్షనివారణ పథకంలో భాగంగా కూకచి కాల్వ త్రవ్వకం సాగిస్తున్న దృశ్యం

బాలిక అపహరణ కేసులో ముద్దాయి విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— ఒక మైనరు బాలికను అపహరించాడన్న నేరం ఆరోపింపబడిన శ్రీ అంజయ్య అనే ముద్దాయిని విడుదలచేస్తూ మెట్రో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శ్రీవై. సత్యనారాయణ తీర్పుచెప్పారు.

ఆ బాలిక 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగినదని. ఆమెను ముద్దాయి బలవంతంగా పెళ్ళిచేసుకునేందుకు ఆమెను అపహరించినట్టు నిరూపించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైనదని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు.

ముద్దాయి ఒక మైనర్ బాలిక సహవాసి తీవ్ర అపహరించి కడచిన సంవత్సరం మే నెలలో శ్రీశైలం తీసుకువెళ్ళినట్టు ప్రాసిక్యూషన్ పేర్కొన్నది.

ఆ బాలిక, తన సోదరితో కలిసి వెడుతుండగా, వారిని అడివరకే ఎరిగివున్న ముద్దాయి, బేగం బజారులో కలుసుకొని వెంటవున్న సోదరిని కొన్ని మిఠాయిలుకొని తీసుకురమ్మని చెప్పి పంపి, ఆ బాలికను ఆదోరికాశా తీసుకు వెళ్ళినట్టు కూడా ప్రాసిక్యూషన్ ఆరోపించింది. ముద్దాయి అమెను గద్వాల్ మల్కాపూర్‌లో వుంచి, కడువాత కొన్ని రోజులకు శ్రీశైలం తీసుకు వెళ్ళినట్టు కూడా ప్రాసిక్యూషన్‌వారు ఆరోపించారు.

ఆ కడువాత కొన్ని రోజులకు అమెను తిరిగి హైదరాబాద్‌కు తీసుకువచ్చి, వెళ్ళిన వలపించిగా బలవంతం చేసినట్టుకూడా ఆరోపించడం జరిగింది.

బాలిక తల్లిదండ్రులు రిపోర్టు ఇచ్చిన మీదట పోలీసులు కేసు రిజిష్టరు చేసుకొని, కడచిన సంవత్సరం జూన్ ఎనిమిదవ తేదీన ఆ బాలికను ముద్దాయి స్వాధీనం నుంచి విడిపించారు.

'ఒంగోలు రైలుస్టేషన్ ప్లాట్‌ఫారం పైకప్పు'

ప్రయాణీకుల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఒంగోలు, ఏప్రిల్ 22— రైలు ప్రయాణీకుల సంఘం సమావేశం శ్రీ రాయపం నరసింహారావు అధ్యక్షతన మొన్న జరిగినది.

ఒంగోలు - తెనాలిమధ్య ప్యాసింజరు రైళ్ళను నడపవలెనని కోరుతూ వీరు తీర్మానించారు.

ఎండల దృష్ట్యా, ప్రయాణీకులను వసతి కోసం ఒంగోలు రైలుస్టేషన్ ప్లాట్‌ఫారంపై పూర్తిగా కప్పు వేయవలెనని వీరు కోరారు. ఒక ప్లాట్‌ఫారాన్ని టికెట్‌రిడ్డి గూడ్సు షెడ్డువరకు పొడుగించవలెనని కూడా వీరు సూచిస్తూ తీర్మానించారు.

తీర్మానాలను సికింద్రాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుకు వీరు పంపారు.

నాగపూర్‌లో తిరిగి ప్రశాంతి

నాగపూర్, ఏప్రిల్ 22— నగరంలో అయిదు రోజులపాటు అహర అందోళన జరిగిన తర్వాత నేడు తిరిగి ప్రశాంత పరిస్థితి ఏర్పడింది. అయితే, దౌర్జన్యకాండను నివారించడానికి ముందుజాగ్రత్త చర్యగా నేటి మధ్యాహ్నం పన్నెండు గంటలనుంచి సాయంత్రం అయిదు గంటల వరకు కర్ఫ్యూను విధించారు.

నగరంలోని 450 రేషన్ దుకాణాలలో అధిక భాగం హోంగార్డులు, పోలీసుల సహాయంతో కార్డుదారులకు తిండి గింజలను పంచిపెట్టాయి.

కాంపీలో కూడా పరిస్థితి తిరిగి కుదుట పడినట్టు తెలుస్తున్నది.

తేజ్‌పూర్‌లో తిరిగి సాధారణ పరిస్థితి

షిల్లాంగ్, ఏప్రిల్ 22— అస్సాంలో కర్ఫ్యూ విధించబడివున్న తేజ్‌పూర్ పట్టణంలో నేడు సాధారణ పరిస్థితి ఏర్పడిందని అధికార పూర్వకంగా తెలుస్తున్నది. సైన్యం, సి. ఆర్. పి. ప్రధాన వీధులలో గస్తీ అవాంఛనీయ సంఘటనలు జరిగినట్టు వార్తలు లేవు.

కోటా వస్తువుల పర్మిట్ల పంపిణీ విధానం

తమకు అప్పగించాలని ఇండియన్ ఎంబసీకి నేపాల్ ప్రభుత్వం సూచన

కాఠ్మండూ, ఏప్రిల్ 22— ఇండియా నుంచి దిగుమతిఅయే కోట్లాది రూపాయల విలువగల కోటా వస్తువుల పర్మిట్ల పంపిణీ విధానాన్ని అప్పగించాలని నేపాల్, భారత ఎంబసీని కోరింది.

11 రకాల కోటా వస్తువులకు సంబంధించిన పర్మిట్ల పంపిణీ నేపాల్ ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. మైదా, పెద్ద బైస్కిల్ ట్యూబులు, ఇనుప సామానువంటి అంశాలపై పర్మిట్లు భారత ఎంబసీ ఆధీనంలోనే వున్నాయి.

ఇటీవలి కాలంలో సన్నిహితాలు కలిగి వున్న నేపాల్, ఇండియాల మధ్య కొత్తగా వివాదం ఏర్పడడానికి ఈ సమస్య ఒక కారణమయే ప్రమాదం వున్నది. అయితే నేపాల్ సూచనపై భారత విదేశాంగ మంత్రిత్వశాఖ మిగిలిన పర్మిట్ల పంపిణీని విలేపివేయాలని ఎంబసీని ఆదేశించింది.

ఈ అంశంపై తుది నిర్ణయం త్వరలో జరిగే సమ్మిళిత సమీక్ష సంఘం సమావేశంలో జరగవచ్చునని తెలుస్తున్నది. ఈ సంఘంలో ఉభయదేశాలకు చెందిన ఉన్నతాధికారులు వున్నారు.

ఈ అంశాన్ని మొదట నేపాల్ ప్రభుత్వం సమీక్ష సంఘం గత సమావేశంలో ప్రస్తావించింది. కడువాత నేపాల్ ఈ విషయంలో పట్టుబట్టలేదు. తిరిగి ఇప్పుడు మొత్తం పర్మిట్ల పంపిణీని అప్పగించాలని ఢిల్లీలోని తమ ఎంబసీ ద్వారా అడుగుతున్నది.

1972-73 సంవత్సరానికి ఇండియా నేపాల్‌కు ఈ కింది విధంగా కోటాలు కేటాయించింది: ట్రాక్టర్లు 75, మోటార్ జీప్స్ 25, మైదా 2,970 టన్నులు, బైస్కిల్ ట్యూబులు రెండువేల సెట్స్.

ఉస్మానియా నాలవ తరగతి ఉద్యోగులకు పూర్తిజీతాలు

వైస్‌ఛాన్సలర్ ఉత్తర్వులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— వచ్చే నెలగు మాసాలకు ఎటువంటి మినహాయింపులేకుండా నాల్గవ తరగతి ఉద్యోగులకు పూర్తి జీతాలు చెల్లించాలని ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎన్. నరోత్తమరెడ్డి ఉత్తర్వు చేశారు.

ధరల పెరుగుదల, దుర్భిక్ష పరిస్థితులను దృష్టిలో వుంచుకొని పైవిధంగా ఉత్తర్వు చేయడం జరిగింది.

ఉస్మానియా నాలవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీధర్‌రెడ్డి చేసిన విజ్ఞప్తిపై ఈ సౌకర్యం కల్పించారు.

సమ్మె చేయని ఉద్యోగులకు నగదు బహుమతిపై హర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 22— ఇటీవలి సమ్మెలో పాల్గొనని ఉద్యోగులకు తలా 50 రూపాయల బహుమతి ఇవ్వాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని పెదక్ జిల్లా వ్యవసాయ శాఖ నిర్ధారిత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కృష్ణయ్య అభినందించారు.

తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వ్యవసాయ శాఖ నిర్ధారిత ఉద్యోగులు ఆందోళనచేయడం దృష్టిలో వుంచుకొని, ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించాలని అయన విజ్ఞప్తి చేశారు.

ఈ శాఖ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు వెడుతున్నారు.

శ్రీ కె.వి.ఎస్. సూర్యనారాయణ

హైదరాబాద్, ఏప్రిల్ 22— ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ మాజీ జనరల్ మేనేజర్ శ్రీ కె. వి. ఎస్. సూర్యనారాయణ ఆస్ట్రేలియాలో శిక్షణ అనంతరం, సాంకేతిక సలహాదారు శాఖ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు.

కాజీపేటలో 1.33 కోట్లవ్యయంతో డీసెల్ లోకో మోటివ్ షెడ్

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21— కాజీపేటలో 1.33 కోట్ల వ్యయంతో నిర్మించిన డీసెల్ లోకో మోటివ్ షెడ్డును దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎస్. కౌల్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

రైల్వేలను సమర్థంగా పని చేయించడానికి ఇటువంటి సౌకర్యాల అభివృద్ధి జరిగే పక్షంలో రైల్వేలకు ఆర్థిక వనరులు పెరుగుతాయని ఆయన ఉద్ఘాటించారు.

అనుకున్న కాలంకన్న ఎంతో ముందు ఈ షెడ్డు తయారి కావడానికి కారణం అధికారులు, సిబ్బంది పరస్పర సహకారంతో పని చేయడమేనని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీరు శ్రీ రామారావు ప్రసంగిస్తూ, దక్షిణ మధ్య రైల్వేలో 1972-73 సంవత్సరంలో 18 కోట్ల రూపాయల విలువైన ట్రాఫిక్ సౌకర్యాలు కలుగజేసినట్టు చెప్పారు.

అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఈ లోకోషెడ్ ఎంతో ప్రయోజనకారికాగలదని చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ హెచ్. ఆర్. చోప్రా అన్నారు.

దక్షిణ మధ్య రైల్వే జోన్, ఇప్పటి వరకు డీసెల్ రైలు ఇంజన్ల రిపేర్లకు ప్రక్క జోనుల మీద ఆధారపడుతున్నది. ఇపుడు కాజీపేటలో ఈ షెడ్డు నిర్మించడంతో అట్టి అవసరం తీరిపోయింది.

రైట్ రిపేర్ సెక్షన్, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాలకు కూడా నేడు ప్రారంభోత్సవం జరిగింది.

శ్రీ టి. ఎస్. వెంకటరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

శ్రీ కె. కుటుంబరావు వందన సమర్పణ చేశారు.

"మే ఒకటవ తేదీన సెలవు ఇవ్వడం సముచితం"

ఎనిమిది మంది కార్మిక నాయకుల ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నవంబర్ ఒకటవ తేదీన సెలవు ఇవ్వడంకంటె కార్మిక దినోత్సవం మే ఒకటవ తేదీన సెలవు ఇవ్వడం కార్మికులకు ప్రయోజన కరమని, ఆనాడు ప్రజలందరూ సెలవు పండి, ఇక్కడే లేకపోవడం ఔచిత్యంగా లేదని ఎనిమిదిమంది కార్మిక నాయకులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

సెలవు ప్రకటించినప్పటికీ నవంబరు మొదటి తేదీన కార్మికులు, ఇతర ఉద్యోగులు సెలవు అనుభవించలేకపోతున్నారని వారు పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ షాపు ఉద్యోగుల సమాజ్య అధ్యక్షుడు శ్రీ పి. వాసుదేవ్, ఉపాధ్యక్షులు శ్రీ పి. పాండు, ఎ. అంజాజీ రావు, ప్రధానకార్యదర్శి, శ్రీ ఇ. ఎర్రయ్య, ఉస్మాన్‌గంజ్ గుమాస్తాసంఘం ప్రధానకార్యదర్శి, శ్రీ కె. స్వామిరెడ్డి, సీటీషాపుల గుమాస్తా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. దాలాజీ, సికింద్రాబాద్ షాపు గుమాస్తాల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ జి. శంకర్, ఆర్. టి. సి. కండక్టరు ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ఎ. హమీద్ ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

కమ్యూనిస్టులతో పోలీసు లాలూచీ

ఉస్మానియా సంఘటనపై విద్యార్థి పరిషత్ నాయకుని ఆరోపణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— కాంగ్రెసు మనుగుడలో చెలామణీ అవుతున్న మత తత్వవాదులు, కమ్యూనిస్టులతో, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో పుస్తకాలు చేతులు కలివారని, వారు ఏకపాత బుద్ధితో వ్యవహరిస్తున్నారని అఖిల భారత విద్యార్థి పరిషత్ నగరశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఇంద్రసేనరెడ్డి ఆరోపించారు.

తమపై ప్రత్యర్థివర్గం దాడి జరుపగా తప్పించుకు వెళ్ళి ఫిర్యాదు చేసిన విద్యార్థి నాయకులనే పోలీసులు అరెస్టు చేశారని శ్రీ ఇంద్రసేన రెడ్డి ఆరోపించారు.

ఉస్మానియా ఆవరణలో ఆహార పరిస్థితులకు కారణాలు జటిలంగా విచారించి, దోషులపై చర్య గైకొనాలని అయన కోరారు.

కమ్యూనిస్టు దళాలపై అమెరికా బాంబింగ్

నాంపెన్, ఏప్రిల్ 21— కమ్యూనిస్టు దళాలు రాజధాని రక్షణ స్థావరంలోకి జొరబడిన తరువాత నాంపెన్ కేంద్రం నుంచి 15 కిలోమీటర్ల దూరంలోవున్న ప్రాంతంపై అమెరికన్ బి-52 బాంబర్లు నేడు తిరిగి దాడులు జరిపాయి. అమెరికా యుద్ధ విమానాలు వరుసగా గత రెండు మూడు రోజులుగా ఆ ప్రాంతంపై దాడులు జరుపుతున్నాయి.

హైదరాబాద్‌లో ఉష్ణోగ్రత

హైదరాబాద్, ఏప్రిల్ 22— హైదరాబాదు, సికింద్రాబాదు నగరాలలో ఉష్ణోగ్రత 102.2 ఫారెన్ హైట్ డిగ్రీ వున్నది.

భవిష్యత్తులో పాకిస్తాన్‌కు ఆయుధాలు సప్లయి

చేయబోమని చెప్పలేమని అమెరికా విదేశాంగ శాఖ మంత్రి శ్రీ కెన్నెత్ రష్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21— పాకిస్తాన్‌కు భవిష్యత్తులో ఆయుధాలు సప్లయి చేయబోమని తమ దేశం చెప్పజాలదని అమెరికా విదేశాంగశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కెన్నెత్ రష్ నేడు చెప్పారు.

కొలంబో బయలుదేరివెళ్ళబోయేముందు విమానాశ్రయంలో పత్రికా గోష్ఠిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ శ్రీ రష్ ఈ విషయం చెప్పారు.

భవిష్యత్తులో తాను పరిస్థితులను బట్టి తమ దేశం చేస్తుందని, భవిష్యత్తులో ఏమి చేస్తామో ఇప్పుడు చెప్పలేమని, పరిస్థితి వచ్చినప్పుడు దానిని ఎదుర్కొంటామని శ్రీ రష్ అన్నారు.

అయితే, ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య శాంతి, సామరస్యం పెంపుదల విషయంలో మంచిదనుకున్నదానిని తమ దేశంచేస్తుందని హామీ ఇవ్వగలనని అయన చెప్పారు.

పాకిస్తాన్‌కు జలాంతర్గాములను సప్లయి చేయలేదని, ఏమీ ఇవ్వబోవటంలేదని అయన చెప్పారు.

ఇరాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువగల ఆయుధాలను అమెరికా సప్లయి చేసిన విషయాన్ని గురించి ప్రశ్నించగా, ఇండియా మాదిరిగా ఇరాన్ కూడా అమెరికాకు మంచి స్నేహితురాలని, ప్రధాని శ్రీమతి గాంధి మాదిరిగా ఇరాన్ రాజు స్వతంత్రుడని, ఏది కావాలో అయన నిర్ణయించగలరని శ్రీ రష్ చెప్పారు. కాని, ఇరాన్ మంచి పాకిస్తాన్‌కు ఆయుధాలేవీ దక్కలేదని తనకు తెలుసునన్నారు.

భారత నాయకుల భావాలను తాను పూర్తిగా అవగాహన చేసుకోగలిగానని, అది విదంగా తమ అధ్యక్షుని, తమ దేశపు భావాలను భారతీయ నాయకులు అర్థం చేసుకోగలిగినట్టు చెప్పగలిగానన్న ఆశాభావంతో తాను ఇక్కడ నుంచి వెళ్తున్నట్టు శ్రీ రష్ చెప్పారు.

ఉభయ దేశాలమధ్య సంబంధాలు మరింత బాగా సవరించగలను, సహకార ధోరణిలోనికి మంచిగా వుండేలా ఉభయదేశాలకు ముఖ్యమని తాను విశ్వసిస్తున్నట్టు అయన చెప్పారు.

గతంలో ఉభయ దేశాలమధ్య భేదాభిప్రాయాలు వున్నాయని అంగీకరించి, భవిష్యత్తులో కూడా ఒక్కొక్కప్పుడు ఉంటాయేనడంలో సందేహంలేదని. ఇది సహజమని అయన అన్నారు. పరస్పర ప్రయోజనకరమైన, పరస్పర గౌరవ ప్రాతిపదికపై నుంచి సంబంధాలవైపు పురోగమిస్తున్నామన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

గతంలో కంటే ఒకరి చర్యలను మహకరమరింత సంతృప్తికరమైన పద్ధతిలో అర్థంచేసుకోవడానికి ఉభయదేశాల నాయకులు ప్రయత్నిస్తున్నారని తాను భావిస్తున్నట్టు శ్రీ రష్ చెప్పారు.

ఇండియా-అమెరికాల మధ్య "చెడ్డ సంబంధాల"ను ఒక విలేకరి ప్రస్తావించగా చెడ్డ అన్న పదం సరియైనది కాదని. సంతృప్తికరంగా లేవని చెప్పవచ్చునని అయన అన్నారు.

ఇండో-సోవియెట్ ఒప్పందం గురించి ప్రశ్నించగా, "మా సన్నిహిత స్నేహితుడు ఇండియాను వున్నదని. ఆ విషయంలో మాకు ఒక అభిప్రాయంలేదని. ఆ విషయంపై మమ్మల్ని ఏవీ లేవని. సోవియెట్ యూనియన్, చైనాలతో స్నేహంగా వుండాలని. వివాదాలను సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని తమ దేశం ప్రయత్నిస్తూవుండగా. ఈ విషయంలో ఇండియాను విమర్శించే పరిస్థితి తమ దేశం ఎన్నడూ వుండదని శ్రీ రష్ చెప్పారు.

పొరుగు దేశాలతో శాంతియుత జీవనం

పాకిస్తాన్ కోర్కె- అని ప్రెసిడెంట్ భుట్టో వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21— పొరుగు దేశాలన్నింటితో శాంతియుతంగా జీవించాలన్నది పాకిస్తాన్ కోర్కె అని ప్రెసిడెంట్ భుట్టో నేడు అన్నారు.

అయితే, అదే సమయంలో, స్వాతంత్ర్యాన్ని, జాతియ గౌరవాన్ని రక్షించుకోవానికి స్వాతంత్ర్యగానికి సిద్ధమని అయన చెప్పినట్టు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

కాకుల్ సైనిక అకాడమీలో ఉత్తీర్ణులైన వారికి పట్టాలు చెబుతూ అయన ఈ విషయం చెప్పారు.

దేశ సమగ్రతను, సంప్రదాయాన్ని నిలబెట్టుకుంటామని. ఈ విషయంలో ఎవరికీ అనుమానం అవసరంలేదని శ్రీ భుట్టో చెప్పారు.

ఎవరిస్థితులలోను మరొకదేశం రాజకీయ దోపిడీలో పాడులు, సైనికులు పని ముట్లుగా ఉపయోగపడడానికి పాకిస్తాన్ అనుమతింపదని అయన అన్నారు.

రాష్ట్రంలో తిరిగి ప్రజాప్రభుత్వం

శ్రీ దెజవాడ పాపిరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 21— రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించాలని ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులు శ్రీ దెజవాడ పాపిరెడ్డి నేడు విజ్ఞప్తిచేశారు.

అయితే అయన పేరే కారణంవల్ల ఈ విజ్ఞప్తిచేశారు.

నెల్లూరు, కోస్తాంధ్ర తాలూకాలలోని సీమేలీ ఎకరాలలో రెండవ పంటను కాపాడేందుకు కర్నూలు జిల్లాలోని కె. సి. కాల్వ నుంచి నీరు సరఫరా చేయవలసిందిగా నెల్లూరు జిల్లాకు చెందిన పలు ప్రతిపక్ష వర్గాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

అయితే ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించలేదు.

ఇవి ఇలా వుండగా అక్కడి పంటలు ఎండిపోతున్నాయి.

నెల్లూరు జిల్లా ప్రతినిధివర్గాల అభ్యర్థనను అంగీకరించక పోవడానికి కారణం, కర్నూలు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు వ్యతిరేకించడమేనని తెలుస్తున్నది.

కనుక, ప్రజా ప్రభుత్వాన్ని పునరుద్ధరించే పక్షంలో, ఆ ప్రభుత్వం, నెల్లూరు జిల్లా వారి అభ్యర్థనను తక్షణం అంగీకరించి, కె. సి. కాల్వ ద్వారా నీరు సరఫరా చేసి, పంటలను కాపాడుకోగలదన్న ఆశాభావాన్ని శ్రీ దెజవాడ పాపిరెడ్డి వ్యక్తం చేశారు.

రాష్ట్రప్రభుత్వంచే నూలు సరఫరాకు 4 ఏజన్సీలు ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 21— కేంద్ర ప్రభుత్వం రేవలింగ్‌ద్వారా నూలు సరఫరా బడ్జెటిని ప్రవేశపెట్టడంతో, రాష్ట్రప్రభుత్వం నూలును సరఫరా చేయడానికి నాలుగు సంస్థలను నియమించింది.

అవి: ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల సహకార సంస్థ. దీనికి 23 శాతం నూలు కేటాయిస్తారు. హైదరాబాద్ చేనేత కార్మికుల కేంద్ర సంఘానికు 12 శాతం, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్. రాష్ట్ర జనుపరిశ్రమల అభివృద్ధి సంస్థ సహకారంతో 25 శాతం కేటాయించారు.

రాష్ట్ర సహకార మిల్లుల సమాఖ్య, 40నుంచి 100 సంఖ్యల నూలు, ఇతర నూలు, సహకార రంగాలలోలేని మరమగ్గాలను సరఫరా చేస్తుంది.

మొదటి రెండు సంస్థలు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతంలోని సహకార రంగంలో గల చేనేత కార్మికులకు నూలు సరఫరా చేస్తాయి.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్, సహకార రంగంలో లేని చేనేత కార్మికులకు నూలు సరఫరా చేస్తుంది.

ఈ వివరాలను వెల్లడిస్తూ, రాష్ట్ర

నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యోగుల నియామకం

ఖమ్మం జిల్లా పరిషత్తు కార్యదర్శిపై విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 22 — ఖమ్మం జిల్లాకు వ్యతిరేకంగా, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజితో సమిత్తం లేకుండా ఖమ్మం జిల్లా పరిషత్ కార్యదర్శి పెక్కుమందిని ఉద్యోగాలలో నియమించారని జిల్లా ఎంపాయ్‌మెంట్ కమిటీ సభ్యుడు శ్రీ సర్వార్ మొహిద్దీన్ పేర్కొన్నారు.

అలాగే పాల్వంచ, కొత్తగూడెంలలోని గిరిజన సహకార సంస్థ మేనేజర్, డిప్యూటీ రిజిస్ట్రారు, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి నిబంధనలు చేయని వ్యక్తులను ఉద్యోగాలలో నియమించారని కూడా ఆయన పేర్కొన్నారు.

60 అడుగుల ఎత్తునుంచి పడి యువకుని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, ఏప్రిల్ 22 — పాల్వంచలో వున్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కు చెందిన కోల్ బంకర్‌లో వెల్డర్ హెల్పర్‌గా పని చేస్తున్న కృష్ణారావు అనే 20 సంవత్సరాల వయస్సు కల్గిన యువకుడు ఈ నెల 18 వ తేదీ రాత్రి 60 అడుగుల ఎత్తు మీదనుంచి కింద పడ్డాడు. అతని కొత్తగూడెం హాస్పిటల్‌కు తీసుకు వెడుతుండగా చనిపోవలో మృతిచెందాడు.

ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసు

కొత్తగూడెం, ఏప్రిల్ 22—కొత్తగూడెం చుట్టుప్రక్కల వున్న పారిశ్రమలను దృష్టిలో వుంచుకొని కొత్తగూడెంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి సబ్ ఆఫీసును ప్రారంభించాలని తాను సిఫారసు చేసినట్లు ఖమ్మంజిల్లా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజి ఆఫీసర్, రామవరం ఇందిరా గిరిజన ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణకు వ్రాసిన ఒక లేఖలో తెలియజేశారు.

కడపలో నిషేధాజ్ఞలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, ఏప్రిల్ 21— కడప మున్సిపల్ ప్రాంతంలో 15 రోజులపాటు అమలులో వుండే విధంగా పోలీసు చట్టం 30 వ సెక్షన్ క్రింద నిషేధాజ్ఞలను విధించారు.

ఈ ఉత్తర్వుల ప్రకారం బహిరంగ సభలు జరపడానికి, ఊరేగింపులు నిర్వహించడానికి ముందుగా పోలీసుల అనుమతి తీసుకొనాలి.

మూడవ వేతన నిర్ణాయక సంఘం సిఫార్సుల వల్ల నిరసన సూచకంగా ఇక్కడి టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఉద్యోగులు డ్యూటీలు దరించి నిరసన వారం పాటిస్తున్నారు.

"జనశక్తి" వారపత్రిక పునఃప్రారంభం

అనంతపురం, ఏప్రిల్ 22 — విప్లవ కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ తరిమెల నాగిరెడ్డి "జనశక్తి" పత్రికను వారం వారం అనంతపురంనుంచి ప్రచురించడానికి సబ్ డివిజనల్ మేజిస్ట్రేటువద్ద డిక్లరేషన్ పొందారు.

ఇదివరలో శ్రీ నాగిరెడ్డి సంపాదకత్వాన "జనశక్తి"ని విజయవాడనుంచి ప్రచురించేవారు. 1969 లో శ్రీ నాగిరెడ్డి మొదలయిన వారిని అరెస్టుచేసి జైలుకు ఎంపిలింతో అది ఆగిపోయింది.

వచ్చేనెల ఒకటవ తేదీనుంచి ఈ వత్రిక వెలువడుతుంది.

శ్రీ ఎన్. శ్రీరామ్ మృతికి రాజమండ్రిలో సంతాపం

రాజమండ్రి, ఏప్రిల్ 22 — స్థానిక దివ్యజ్ఞాన సమాజభవనంలో జరిగిన సమావేశంలో అంతర్జాతీయ దివ్యజ్ఞాన సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎన్. శ్రీరామ్ మృతివల్ల గాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ సానుభూతి తీర్మానం చేశారు.

సమావేశానికి శ్రీ అవసరాల రామారావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు వి. వెంకటరత్నం, పురిపాక కామేశ్వరరావు, ఎ. రామారావు స్వర్గీయ శ్రీరామ్ జీవిత విశేషాలను ఆయన దివ్యజ్ఞాన సంస్థకు చేసిన సేవలను వివరించి, ఆయనకు జోహార్లు అర్పించారు.

రాజమండ్రిలో దేశోద్ధారకుని వర్ధంతి

రాజమండ్రి, ఏప్రిల్ 22—మున్న స్థానిక ఆంధ్రకేసరి యువజన సమితి కార్యాలయంలో దేశోద్ధారక శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు ఎంతులు 35వ వర్ధంతి సభ జరిగినది. రిటైరుడ్డి శ్రీ దేవత సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు శ్రీ కాకూళపు సత్యానందం, పి. వి. కృష్ణమూర్తి, సి. ఎస్. శర్మ, బి. అక్కిరాజు, కె. వి. సుబ్బారావు ప్రభృతులు నాగేశ్వరరావు ఎంతులుగారి సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. శ్రీ జమ్మి వరసింహారావు వందన సమర్పణ చేశారు.

కొత్తగూడెం, ఏప్రిల్ 22— ఇక్కడకు సమీపంలో వి పడమట సర్పాపురంలో రోడ్డుపై వెడుతున్న వ్యక్తిపై విచ్చిత్యంగా టాక్సీ తోలినందుకు ఎల్లందు మొబైల్ మేజిస్ట్రేట్ టాక్సీ డ్రైవరుకు రూ 600 ల జరిమానా, ఒక టిన్నర నెలల జైలుశిక్ష విధించారు.

రాజమండ్రి తాలూకా గ్రామాలలో నీటిఎద్దడి

శ్రీ సరీన్‌కు మాజీమంత్రి శ్రీ సుబ్బారావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 22 — తూర్పుగోదావరిజిల్లా, రాజమండ్రి తాలూకాలోని కొన్ని గ్రామాలలో ఏర్పడిన తీవ్రమైన మంచినీటి కొరతను గురించి మాజీ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ సరీన్‌కు లేఖలో తెలియజేశారు.

శ్రీ సుబ్బారావు ఈ విషయాన్ని ఇక్కడి విలేకరులకు వెల్లడించారు.

ఆ ప్రాంతాలలోని ప్రజలు మంచి నీటి కోసం ప్రతిరోజూ అయిదునుంచి ఎదిమిళ్ళ వరకు నడవవలసి వస్తున్నదని శ్రీ సుబ్బారావు ఆ లేఖలో శ్రీ సరీన్‌కు తెలియజేశారు.

ప్రజలకు మంచినీటిని రవాణా చేయడానికి ప్రత్యేక ఎర్పాట్లు చేయాలని గొట్టపు బావుల మరమ్మతు, నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

రాజానగరం పంచాయతీ సమితిలోని చాలవాడు గ్రామాలలో ఏప్రిలినుంచి జూన్ వరకు తీవ్రమైన నీటిఎద్దడి ఏర్పడుతుంది. వేసవికి ముందే ఈ ప్రాంతంలోని చెరువులు అన్నీ ఎండిపోతాయి. ప్రభుత్వం కొన్ని గ్రామాలలో గొట్టపుబావులు నిర్మించినా అవి ఎండిపోయాయి. కొన్ని గ్రామాలలో నిర్మించిన గొట్టపుబావులకు ఇంకామోటార్లు, పంపుసెట్లు అమర్చనే లేదు.

పరకాల సమితి టీచర్ల సంఘం రజతోత్సవం

పరకాల, ఏప్రిల్ 22— వరంగల్లు జిల్లా పరకాల సమితి ఉపాధ్యాయ సంఘం రజతోత్సవాలు మొన్న జరిగాయి. ఈ సందర్భంగా ఎన్నాటు చేసిన విద్యాగోష్ఠిని పరకాల జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ అనుముల కృష్ణమూర్తి ప్రారంభించారు. శ్రీ తెన్నేటి వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. శ్రీధర్ ఉపన్యసించారు.

పరకాల సమితి ప్రెసిడెంటు శ్రీ ఎం. నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సందేశ సభలో కాసనమండలి సభ్యుడు శ్రీ రావు బ్రహ్మం శ్రీ ఆర్. అమృతదాసు, నరసంపేట జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. వెంకట్రామారావు, విద్యాశాఖాధికారి శ్రీ జయరాంరావు విద్యారంగంలో ఉపాధ్యాయుల పాత్ర గురించి ప్రసంగించారు.

ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు: మహమ్మద్ హకీం. ఉపాధ్యక్షులు: పి. మధుసూదన్, ప్రధాన కార్యదర్శి: కె. నారాయణరెడ్డి. సహాయ కార్యదర్శి: ఎం. నారాయణ. ఆర్థికశాఖ కార్యదర్శి: కె. వెంకయ్య.

ఈ సంఘం స్టేట్ టీచర్స్ యూనియన్‌కు అనుబంధంగా వుండాలెదు.

పి. ఆర్. టి. యు. పేరిట పరకాల సమితిలోని పంచాయతీరాజ్ టీచర్స్ ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు: కె. వీరాస్వామి; ఉపాధ్యక్షులు: బి. కృష్ణారెడ్డి; ప్రధాన కార్యదర్శి: కె. నరసింహమూర్తి; సంయుక్త కార్యదర్శి: కె. రాజయ్య; ఆర్థికశాఖ కార్యదర్శి: కె. రాజమల్లయ్య.

రేపల్లెలో కవికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 22— ఇటీవల స్థానిక పంచాయతీ సమితి కార్యాలయ ప్రాంగణంలో శ్రీ వి. పూర్ణచంద్రరావు "మధుర స్వప్నం" కావ్యాన్ని రచించినందుకు సన్మానం జరిగినది.

శ్రీ గిద్దలూరి బసవరాజు సభకు అధ్యక్షత వహించారు. స్వాతంత్ర్య సమర యోధులు శ్రీ ముద్దులపేటి లక్ష్మీనారాయణ సభను ప్రారంభించారు. అష్టావధాని శ్రీ బిమ్మిశెట్ట రామకోటేశ్వరశాస్త్రి శ్రీపూర్ణ చంద్రరావును సన్మానించారు.

సమితి ఉద్యోగులు తరుపున శ్రీ డి. పిల్లయ్య సన్మాన పత్రాన్ని సమర్పించారు.

శ్రీయుతులు కలపాల రాజయ్య, కొండూరి సీతారామయ్య, పాతూరి సత్యనారాయణ, ఎస్. రామకోటేశ్వరరావు, బి. డి. ఓ. కమల్‌దాస్, బి. వెంకట్రామయ్య, జె ప్రబుదాస్, ఎం. వెంకటరత్నం ప్రభృతులు కవిని, కావ్యాన్ని ప్రశంసిస్తూ ప్రసంగించారు.

రాకినాడలో సమితి ఉద్యోగుల సర్వీసు శిక్షణ కార్యక్రమం

రాకినాడ, ఏప్రిల్ 22— బి. డి. ఓ. లు, వ్యవసాయ విస్తరణాధికారుల రెండు రోజుల జిల్లా స్థాయి సర్వీసు ట్రైనింగ్ కార్యక్రమానికి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ ఎం. వెంకటియన్‌రాజు ప్రారంభోత్సవం చేశారు.

చెరుకువంట హోటలులో బహుమతులను వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ పి. అమ్మిరాజు అందజేశారు.

జిల్లా మొత్తంలో ఎక్కువ దిగుబడి సాధించిన ఉలుగుర్ర గ్రామ రైతు శ్రీ వై. సూర్యనారాయణకు బహుమతి లభించింది.

తాలూకా స్థాయిలో శ్రీయుతులు వై. సూర్యనారాయణ, తుమ్మల సూర్యచంద్రరావు ఎం. గోవిందరావు, టి. బాపనదొరలకు కూడా బహుమతులు లభించాయి.

'కాల్టెక్స్ ఆయిల్ కంపెనీ యాజమాన్యం మొండివైఖరి'

శ్రీ జి. వి. రమణ విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 22— పది రోజులుగా సమ్మెచేస్తున్న కాల్టెక్స్ ఆయిల్ కంపెనీ కార్మికుల కోర్కెలను అంగీకరించడంలో మేనేజ్‌మెంటు అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ శ్రీ జి. వి. రమణ ఒక ప్రకటన చేశారు.

కార్మికులు, యాజమాన్యం నడుమ ఈ వివాదాన్ని పరిష్కరించడంలో కార్మిక శాఖ నిర్లక్ష్యంగా వుండడం దురదృష్టకరమని పేర్కొంటూ వెంటనే ఈ విషయంలో కల్పించుకొని వివాదాన్ని పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

కార్మికుల కోర్కెలను మన్నించడంలో యాజమాన్యం అనుసరిస్తున్న వైఖరిని ఖండిస్తూ, కాల్టెక్స్ కార్మికులకు మద్దతు ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, వైజాగ్ సివిల్ ఎంప్లాయీస్ యూనియన్, ఇంకా ఏడు సంఘాలవారు ప్రకటన చేశారు.

"పేదరికం నిర్మూలనకు లోటు బడ్జెట్ విధానం"

హైదరాబాద్‌లో జరిగిన సదస్సులో శ్రీ టి. ఎన్. స్వామి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 22— 'గరీబీ హటావో' కార్యక్రమం అమలుకు లోటు బడ్జెట్ తప్పనిసరి అని, పంచదను పృష్ఠం పడడానికి పెద్దమొత్తాన కరెన్సీని ఏలా మణిలో ప్రవేశపెట్టాలని పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీరు శ్రీ టి. ఎన్. స్వామి చెప్పారు.

'గరీబీ హటావో' ఉద్యమంలో ఇంజనీర్ల పాత్ర, అన్న అంశంపై ఇక్కడి ఇంజనీర్ల సంస్థలో ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

అయితే ఈ విధంగా చేయడానికి ముందు ఆత్మవంచన వస్తువుల ఉత్పత్తి, పంపిణీ, వినియోగాలను ప్రభుత్వం సమర్థవంతంగా కంట్రోలుచేయడం అవసరమని. కనీస అవసరాలు తీరగానే, అనంగా ప్రవేశపెట్టిన కరెన్సీని ఉపసంహరించుకోవాలని, అవిరంగా చేయడంవల్ల ప్వదేశులను, విదేశాలలను కరెన్సీ విలువ పెరిగి దొక్కుకుంటుందని శ్రీ స్వామి చెప్పారు.

మునిసిపల్ పరిపాలనా శాఖ డైరెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు.

టోకు వర్తకులకు నేరుగా రైతులనుంచి ధాన్యం కొనుగోలుకు అనుమతి

గవర్నరుకు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 22— చిల్లర వ్యాపారులు ఆహార ధాన్యాలను నేరుగా ఉత్పత్తిదారులు, మిల్లర్లనుంచి కొనుగోలు చేయడానికి అనుమతించవలసిందిగా ఆహార ధాన్యాలు, కిరాణా రిటైలు వర్తకుల సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గవర్నరుకు, సహకారాలకు వేర్వేరు విజ్ఞప్తి పత్రాలు సమర్పిస్తూ, కొత్త టోకు వ్యాపారుల సంఘం ఎందరూనాయలు డిపాజిట్ కట్టిన వారికే బియ్యం సరఫరా చేస్తున్నదని ఆరోపించింది.

లాభసాటిలేని ప్రాంతంపైపై బియ్యం అమ్మగలమని టోకు వ్యాపారులు ప్రకటించినప్పటికి, బియ్యం రేటు ఇప్పా 10 రూపాయలు పెంచారని కూడ తెలియజేసింది.

టోకు వ్యాపారులు నేరుగా రైతులు, మిల్లర్లనుంచి ఆహార ధాన్యాలు కొనుగోలు చేయడానికి అనుమతించిన ఎడల లోకనీసం కనీసం ప్రభుత్వంద్వారాగాని, పుడ్ కార్పొరేషన్ ద్వారాగాని అమ్మకాలను అనుమతించాలని కూడా టోకు వ్యాపారుల సంఘం కోరింది.

సహాయ కార్యక్రమాలకు అంతరాయం: శృంగవరపుకోట సభలో భాట్టం విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 22 — ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడగా, సహాయ కార్యక్రమాలకు ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు కేటాయించినదని, అయితే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంవల్ల ఈ సహాయ కార్యక్రమాలు నిలచిపోయినవని విన్నపాయంత్రం శృంగవరపుకోటలో జరిగిన బహిరంగసభలో మాజీ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి పేర్కొన్నారు.

ప్రజలకు తినడానికి తిండి లేనప్పుడు ఎన్ని రాష్ట్రాలువచ్చినా ప్రయోజనం ఏమిటి? అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గురువారం రోజుల్లో విశాఖజిల్లాలోని పెక్కు గ్రామాలలో పర్యటిస్తూ దుర్భిక్ష పరిస్థితులను పరిశీలించారు.

పెక్కు గ్రామాలలో మంచినీటి కొరత ఏర్పడినదని, పెక్కు కుటుంబాలు రోజుల తరబడి పస్తులు వుంటున్నారని ఆయన పేర్కొన్నారు.

కొన్ని ప్రాంతాలలో తప్పుడు రొట్టెలు తిని ప్రజలు కాలం గడుపుతున్నారని శ్రీ భాట్టం చెప్పారు.

కుంటుంబం బియ్యంధర అయిదునుంచి ఎనిమిది రూపాయల వరకు వుందని ఆయన చెప్పారు.

ప్రజలకు చేయడానికి తగినంత పని లేదని, దరలు పెరుగుతున్నాయని, ఈ పరిస్థితులను నట్టేంచుకున్నవాడులేరని ఆయన విమర్శించారు.

ఈ పరిస్థితుల అవసరాన తీసుకొని బ్లాక్ మార్కెటీర్లు వున్న పరకు అంతా ఇతర రాష్ట్రాలకు తరలించుకొని అధిక లాభాలు పొందుతూ ఇంకా ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసిందిగా కోరుతున్నారని ఆయన చెప్పారు.

మరి జనానికి, రైతులకు ఉద్యమంవల్ల ఏమిలాభాలు చేకూరినవని ప్రశ్నించారు.

కరెంటు కొంతవల్ల కిరోసిన్ ధర విపరీతంగా పెరిగి రైతులు దెబ్బతింటున్నారని, వర్తకులు అధిక లాభాలు పొందుతున్నారని శ్రీ భాట్టం ఆరోపించారు.

ఈ ఉద్యమంవల్ల రైతులు కొన్ని లక్షల రూపాయలు నష్టపోయారని చెప్పారు. ఆర్.టి.సి. బస్సులను విలిపివేసి, ప్రయివేట్ బస్సులు నడిపి కొంత మంది నాయకులు బాగుపడ్డారని ఆయన ఆరోపించారు.

"నేను చెప్పినది సరియైనది అంటూ ఇతరులు తమ అభిప్రాయాలు వెలిబుచ్చుకొనడానికి అవకాశమివ్వలేదు" అని ఆయన అన్నారు.

ప్రభుత్వ ఆస్తులను తగులబెట్టారని, దానివల్ల ఎవరికి నష్టం కలుగుతుందని శ్రీ భాట్టం ప్రశ్నించారు.

ఒక భావకుడు వారు కలిసి పుండాలని 50 సంవత్సరాలుగా పోరాడి సాధించిన ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు జేయడానికి సంకల్పించారని మాజీ మంత్రి ఆరోపించారు.

రాష్ట్రాన్ని విభజించడంవల్ల లాభాలను గురించి చెప్పేటువాదినాయకులు 'ఏ పైన' చెప్పారా? అని ఆయన అడిగారు.

ముల్కీ-విభజనల పుట్టుపూర్వోత్తరాలను గురించి వివరిస్తూ విమర్శించినవారు రక్షణలు అడగడం తప్పా? అని ప్రశ్నించారు.

మద్రాసునుంచి ఆంధ్ర రాష్ట్రం విడిపోయినప్పుడు రాయలసీమవారు రక్షణలు అడిగినప్పుడు శ్రీ దాగ్ ఒంబడక చేసుకొనలేదా? అని శ్రీ భాట్టం ప్రశ్నించారు.

ముల్కీ తీర్పుపై కోర్టు తీర్పు ఎలాగైనా తెలంగాణావారు ముల్కీ నిబంధనలు అనవసరం లేదని చెప్పినప్పుడుండుకు ఈ ఉద్యమం? అని శ్రీ భాట్టం ప్రశ్నించారు.

మోహనరావు హత్య కేసులో ముద్దాయిల విడుదలకు ఉత్తర్వు

స్పెషల్ మేజిస్ట్రేట్ తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, ఏప్రిల్ 22-తుతి కుప్పాలు గ్రామానికి చెందిన మోహనరావు హత్య కేసులో ముద్దాయిలందరిని నిర్దోషులని, వారిని విడుదలచేయాలని. వక్సలైట్ కేసుల విచారణ జరుపుతున్న ప్రత్యేక న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

ఈ కేసులో 30 మంది నిందితులలో ఏడుగురు, పోలీసులతో సంఘర్షణలో మరణించారు. పది మంది పారిపో వున్నారు. 13 మంది విచారణకు హాజరవుతున్నారు. కేసులో 27 మంది సాక్షులను విచారించారు.

మోహన్‌రావు తమ ఇంటిలో నిద్రిస్తూ వుండగా 1969 నవంబర్ 21 వ తేదీ రెండు వందలమంది నక్సలైట్స్ తుపాకితో గండ్ర గొడ్డళ్ళు, కత్తులతో దాడి చేసి ఆయనను హత్య చేసి, దోపిడీ చేశారని ప్రాసిక్యూషన్ వారి ఆరోపణ. తితుకుప్పాయి గ్రామ పంచాయితీ అధ్యక్షులు, పితంపేట సమితి ఉపాధ్యక్షులు అయిన శ్రీ మోహనరావు జనపువర్గానికి చెందిన మూన్నామి.

బిట్రగుంటలో రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు

చీరాల తాలూకా రైలు, రోడు ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

ఒంగోలు, ఏప్రిల్ 22 — బిట్రగుంటలో గల సౌకర్యాలు దృష్ట్యా, రైల్వే వ్యాగన్ వర్క్‌షాపును బిట్రగుంటలోనే నెలకొల్పాలని చీరాలలో మొన్న సమావేశమయిన తాలూకా రైలు, రోడ్డు ప్రయాణీకుల సంఘం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఉపాధి లభించే పెక్కు పరిశ్రమలను తెలంగాణాలో నెలకొల్పారని, ఈ రైల్వే వర్క్‌షాపును బిట్రగుంటలోనే ఏర్పరచాలని సమావేశంలో పలువురు వక్తలు కోరారు.

హరిజన చేనేత పనివారికి నూలు కార్డులు

చీరాల నియోజకవర్గం హరిజనులు, హరిజన క్రిస్టియన్ల సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. జోసెఫ్ అధ్యక్షత వహిస్తూ, రాష్ట్రంలోని హరిజన చేనేత కార్మికులకు నూలు కార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఒక్క ఒంగోలు జిల్లాలోనే 62 హరిజన చేనేత కార్మిక సంఘాలున్నాయని ఆయన తెలిపారు.

ప్రత్యేక రాష్ట్రమే ఆంధ్రులను సంతృప్తిపరచలేదని పేర్కొంటూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది.

నా పిక, ఆర్థిక వెనుకబడిన తనం ప్రాతిపదికగా ఉద్యోగాలు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలలో చౌకడిపోలు ప్రారంభించాలని కోరుతూ కూడా సమావేశం మరొక తీర్మానం ఆమోదించింది.

భద్రాచలం దేవస్థానానికి "శ్రీరామనవమి" ఆదాయం

భద్రాచలం, ఏప్రిల్ 22— ఈ సంవత్సరం శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామస్వామి దేవస్థానానికి రు. 1,91,372-78 ఆదాయం లభించింది. కడచిన సంవత్సరం ఇదే కాలంలో రు. 1,43,367-72 ఆదాయం లభించినట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పి. నాగిరెడ్డి విలేకరులకు తెలియజేశారు.

రాజోలు ప్రాంతం మురుగు కాల్వల త్రవ్వకం పని

చేపట్టవలసిందిగా సమితి సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజోలు, ఏప్రిల్ 22— తూర్పుగోదావరిజిల్లా రాజోలు పంచాయతీ సమితి బడ్జెటు సమావేశం మొన్న ప్రెసిడెంటు శ్రీ రుద్రరాజు భీమరాజు అధ్యక్షతన జరిగినది.

1973-74లో వికరాదాయం రు 4,65,270 లుగా చూపారు.

వైద్యం, ప్రజారోగ్యాలకు రు 1,25,500 వ్యవసాయం, ఎరువులకు రు 99,500, శ్రీ, శిశు, సాంఘిక సంక్షేమాలకు రు 2,56,800, ప్రాథమికవిద్యకు రు 14,37,00, రైతులకు ఎడువుల కొనుగోలు సమిత్తం అప్పుగా ఇవ్వడానికి రు 9,07,210 లను కేటాయించారు.

గోదావరి ఆనకట్ట ప్రమాదకర పరిస్థితిలో వున్నందున బ్యారేజి నిర్మాణానికి వెంటనే పూనుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ వీడు తీర్మానించారు.

సమితి ప్రాంతంలోని మురుగు కాల్వల త్రవ్వకం పనిని వెంటనే ప్రారంభించవలసినదిగా కూడా వీడు ప్రభుత్వా కోరుతూ తీర్మానించారు.

వెనుకబడినతరగతుల కాంగ్రెస్ మహాసభ

కరీంనగరంలో

హైదరాబాద్, ఏప్రిల్ 22—వివిధ జిల్లాలలో సమావేశాలు జరిపి కార్యక్రమాలలో భాగంగా మొన్న కరీంనగర్ ప్రాంతంలో తెలంగాణా వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ సభలు జరిగాయి.

వివిధ వెనుకబడిన తరగతుల సంఘాల ప్రతినిధులు ఈ సమావేశాలలో పాల్గొన్నారని, నగరం నుంచి వికర సంఘాల కార్యనిర్వాహకవర సభ్యులు 23 మంది వెళ్ళారని వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోవిందారావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం కార్యకర్తల సమావేశం ఆయా కులాలవారీ ప్రతినిధుల సమావేశాలు జరిగాయి.

విద్యా, సామాజిక, ఆర్థిక విషయాలకు సంబంధించిన పెక్కు అంశాలపై ఈ సమావేశాలలో తీర్మానాలు ఆమోదించబడినవి.

రాష్ట్రమాజీమంత్రి, తెలంగాణా వెనుకబడిన తరగతుల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ సాయంత్రం జరిగిన బహిరంగసభకు అధ్యక్షత వహించారు. కాసనసభ్యుడు శ్రీ ఎల్. నారాయణ, మాజీ కాసనసభ్యులు శ్రీ వై. ఎస్. రావు, ఐ లింగయ్య మొదలగువారు ఈ సభలో పాల్గొన్నారు. వెనుకబడిన తరగతుల వారంతా సమైక్యంగా వుండాలని నాయకులు ప్రసంగించారు.

కొప్పూరులో హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొప్పూరు, ఏప్రిల్ 22—సుమారుగా పంచత్సరాల వయస్సుకల శ్రీ కడుబూరి సుబ్బారావు అనే వ్యక్తిని ఆయన తన మామిడితోట కాపలా కాస్తుండగా మొన్న రాత్రి గొంతుపిసికి హత్య చేసినట్టు తెలుస్తున్నది.

డి. వై. ఎస్. పి శ్రీ టి. సాల్మన్‌రాజు దర్యాప్తు చేస్తున్నారు.

తాడేపల్లిగూడెం వాణిజ్యమండలి సమావేశం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 22— వర్తక సంఘం స్థానిక మర్చంట్స్ చేంబర్ సమావేశం ఈనెల 13 న కాసనసభ్యుడు, చేంబరు అధ్యక్షుడు శ్రీ ఈలి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి శ్రీ చలంబర్ల గున్నేశ్వరరావు చేంబరు ఆదాయవ్యయాల వివేదికలను సమావేశానికి సమర్పించగా, వాటిని సభికులు ఆమోదించారు.

సమావేశంలో శ్రీయుతులు డి. మాల కొండయ్య, జె వెంకటరెడ్డి తదితర ప్రముఖులు మాట్లాడారు.

భీమవరంలో తంతి-తపాలా ఉద్యోగుల నిరసన ప్రదర్శనలు

భీమవరం, ఏప్రిల్ 22— వేతన సంఘం నివేదికను సవరించాలని కోరుతూ ఇక్కడి తంతితపాలాశాఖ ఉద్యోగులు ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపారు.

తదుపరి శ్రీ పి. సుబ్బారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీయుతులు ఎస్. మాదిరెడ్డి, నాగేశ్వరరావులు ప్రసంగించారు.

ముమ్మిడివరం సమితి స్థాయీ సంఘాలకు ఎన్నికలు

అమలాపురం, ఏప్రిల్ 22—శ్రీయుతులు జి. సూరన్న, దంతులూరి రామకృష్ణప్పన్న, పక్కలంక కృష్ణారావు, మోకా ఉత్తరధర రావు, శ్రీమతి ముదునూరి నారాయణమ్మ ముమ్మిడివరం సమితికి చెందిన వివిధ స్థాయీ సంఘాలకు సభ్యులుగా ఎన్నికయ్యారు. కడచిన బుధవారంనాడు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. చింతపల్లిబాబు ఈ ఎన్నికలను నిర్వహించారు.

న్యూఢిల్లీలో ఆంధ్ర పాఠశాల భవన నిర్మాణానికి కృషి

విద్యాశాలకోసం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 — కొత్తఢిల్లీ కరోల్‌బాగ్‌లో ప్రాథమిక పాఠశాలగా 15 సంవత్సరాలనాడు ప్రారంభమై మాధ్యమిక పాఠశాలగా అభివృద్ధిచెంది, రేపో మాపో హయ్యర్ సెకండరీ పాఠశాలగా రూపొందబోతున్న పాఠశాల భవన నిధికి పాఠశాల నిర్వాహక కమిటీ కృషిద్వారా గత మూడు సంవత్సరాలనుంచి తెలుగు సినిమాల ప్రదర్శనద్వారాను, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుద్వారాను సలభై వేల రూపాయలను సమకూర్చారు.

ఢిల్లీ డెవలప్‌మెంటు అథారిటీవారు కరోల్‌బాగ్‌లో ఈ పాఠశాలకు ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని మంజూరు చేశారు. ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి కనీసం రు 60 వేలు కావాలి. ఈ నెలాఖరులోపలనే ఈ పని జరగాలి.

ఈ కృషిలో భాగంగా ప్రఖ్యాత తెలుగు హాస్య నటుడు శ్రీ రమణారెడ్డి మ్యూజిక్ ప్రదర్శనం, అలాగే విజయవాడకు చెందిన ఉమ, సుమ, రమేష్‌ల నృత్య ప్రదర్శనం ఈ నెల 29 వ తేదీ ఏర్పాటు చేశారు.

ఉదారులయిన తెలుగు ప్రజలు విరాళాలిచ్చి ఈ సంస్థకు సాయపడవలెనని పాఠశాల నిర్వాహక కమిటీ అధ్యక్షులు శ్రీ టి రామచంద్రరావు విజ్ఞప్తిచేశారు.

'వర్తకుల ద్వారానే నూలు పంపిణీ'

రాష్ట్ర సంఘం సూచన

చీరాల, ఏప్రిల్ 22 — ఇక్కడ శ్రీ ఆరవల్లి వెంకటయ్యద్వారావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ నూలువర్తకుల సమావేశం మొన్న జరిగినది.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి అనేకమంది వర్తకులు సమావేశంలో పాల్గొన్నారు.

ప్రస్తుత నూలు పంపిణీ విధానంగురించి అనేకమంది ఆందోళన వ్యక్తపరచారు.

ప్రస్తుత నూలు పంపిణీ

చైనా విదేశాంగ విధానంపై రష్యా విమర్శ

మాస్కో సభనుంచి పీకింగ్ దౌత్యోద్యోగి వాకౌట్

మాస్కో, ఏప్రిల్ 22— మొన్న పాయంత్రం ఇక్కడ జరిగిన లెనిన్ జయంత్యుత్సవ సభలో సోవియెట్ ప్రతినిధి చైనాను బ్రహ్మాండంగా విమర్శించడంతో చైనా దౌత్యోద్యోగి సభనుంచి వాకౌట్ చేశారు.

సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ పొలిట్ బ్యూరో కాండిడేట్ సభ్యుడు ఉస్తినోవ్ మాట్లాడుతూ, చైనా ప్రస్తుత నాయకత్వం శ్రామికవర్గ అంతర్జాతీయ విధానాలను విడనాడిందని విమర్శించాడు.

చైనా విదేశాంగ విధానం సోవియెట్ వ్యతిరేకతతో కూడినదని ఇది చాలా ఆశ్చర్యకరమని ఉస్తినోవ్ ఆరోపించాడు.

"క్షితిజ్" హిందీ చిత్రంలో ఓబిరాయ్ షెరాన్ హోటల్ చిత్రీకరణ

బొంబాయి, ఏప్రిల్ 22— బొంబాయిలో వున్న అత్యాధునిక హోటళ్ళలో ఒకటైన "ఓబిరాయ్ షెరాన్" హోటల్ అందచందాలను సినిమా డైరెక్టర్ శ్రీ ప్రేమ్‌కపూర్ తన "క్షితిజ్" చిత్రంలో చిత్రీకరిస్తున్నారు.

ప్రముఖ నర్తకి హెలెన్ చేసిన నృత్యాన్ని ఈ హోటల్‌లో చిత్రీకరించారు.

హీరో, భరత్‌కపూర్‌లు ప్రధాన పాత్రవహించే ఈ చిత్రంలో జగ్‌జిత్, సూరజ్ సజ్జన్, ఓమ్‌శివ్‌పూరి ప్రభృతులు నటిస్తున్నారు.

పీకింగ్, ఏప్రిల్ 22— నుమారు 25 సంవత్సరాల తరువాత చైనాలో మొదటి అమెరికా దౌత్య ప్రతినిధి తాత్కాలిక కార్యాలయాన్ని పీకింగ్‌లో నెలకొల్పారు.

అట్లాంటా జెంకిన్స్ ఏప్రిల్ అయిదవ తేదీ పీకింగ్ వచ్చారు. లయజాన్ అఫీస్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు.

శాసనసభల హక్కుల సూత్రీకరణ

లోకసభ కార్యదర్శి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— శాసన సభ హక్కుల సూత్రీకరణ గురించి పార్లమెంటు కమిటీ పరిశీలనకు సమయం ఆసన్నమైనదని లోకసభ కార్యదర్శి శ్రీఎస్. ఎల్. శకధర్ చెప్పారు.

"స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగం పరిణామాలు" అన్న అంశంపై గోష్ఠిలో పాల్గొంటూ ఇట్టి అధ్యయనంవల్ల సముచితమైన శాసనాల తయారీకి ప్రాతిపదిక ఏర్పడుతుందని ఆయన అన్నారు.

హక్కుల సూత్రీకరణకు ఎప్పటికప్పుడు పార్లమెంటులోను, వెలువడకోడుతున్నారని ఆయన వెల్లడించారు.

పిహెచ్. డి. డిగ్రీ

("ఆంధ్రజ్యోతి" వితరిది)

హైదరాబాద్, ఏప్రిల్ 22— శ్రీవి. సత్యనారాయణ్ (ఎకనామిక్స్), శ్రీ కె. వీరభద్రరావు (ఫిజిక్స్) లకు తాముచేసిన పరిశోధనలకుగాను పిహెచ్. డి. డిగ్రీ ఇచ్చారు.

క్రీడాభిరామం

ట్రినిడాడ్‌లో కడపటి క్రికెట్ టెస్టు ప్రారంభం

మొదటిరోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియాచే ఆరు వికెట్లకు 300 పరుగులు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, ట్రినిడాడ్, ఏప్రిల్ 22— వెస్ట్ ఇండీస్‌పై ఇక్కడి క్వీన్స్ పార్క్ ఓవల్ వద్ద ప్రారంభమైన కడపటి, అయిదవ క్రికెట్ టెస్ట్‌లో విన్న ఆట ముగిసేసమయానికి ఆస్ట్రేలియా జట్టు ఆరు వికెట్ల నష్టానికి 300 పరుగులు చేసింది.

వెస్ట్ ఇండీస్ స్పిన్నర్లు గిబ్స్, డిన్‌షాన్ ఆలీ బౌలింగ్ చక్కగా చేశారు.

శ్రీమతి జి. జె. పరోజిని, శ్రీమతి ఎం. ముసాహాగుప్తా, పర్వతి పండాపాటి సుబ్బారావు, జి. లక్ష్మీనారాయణ, పి. హనుమంతప్రసాద్, ఆర్. వి. నరసింహారావు, కె. వెంకటేశ్వరరావు, జి. ఎస్. రామారావు.

తూర్పుమండలం డేవిస్ కప్ టెన్నిస్ సెమీఫైనల్స్

టోక్యో, ఏప్రిల్ 22— తూర్పుమండలం డేవిస్ కప్ టెన్నిస్ సెమీఫైనల్స్‌లో జపాన్‌పై ఆస్ట్రేలియా గెలుపొందింది.

న్యూకాంబే, జియాఫ్ మాస్టర్స్‌లు, జపాన్ జట్టులోని జున్‌కామి వాజుమీల్, తొషిరో వకాయిలను 6-4, 7-5, 6-4 స్కోరుతో ఓడించారు.

ఓపెనింగ్ సింగిల్స్‌లో కూడా ఆస్ట్రేలియా జపాన్‌పై 2-0 ఆధిక్యత సంపాదించింది.

మాల్ ఆండర్సన్ 6-2, 9-7, 3-6, 6-1 స్కోరుతో తొషిరో వకాయిను, న్యూకాంబే 6-2, 3-6, 7-5, 6-1 స్కోరుతో జున్‌కామి వాజుమీని ఓడించారు.

వెంకటరాఘవన్ ఇంగ్లండ్ పర్యటన

మద్రాసు, ఏప్రిల్ 22— బెర్క్‌షైర్‌తో మూడు సంవత్సరాల కంట్రాక్టుపై కంట్రీ క్రికెట్ ఆడడానికి ప్రముఖ భారత స్పిన్నర్ శ్రీ ఎస్. వెంకటరాఘవన్ ఏప్రిల్ 27 వ తేదీన ఇంగ్లండ్ బయలుదేరి వెడుతున్నాడు.

తమిళనాడుకు చెందిన 28 సంవత్సరాల వయస్సు కల్గిన ఈ క్రికెట్ వీరుడు ఈ సంవత్సరం రంజీ సీజన్‌లో బౌలింగ్‌లో కొత్తరికార్డు నెలకొల్పాడు.

756 పరుగులకు శ్రీ వెంకటరాఘవన్ మొత్తం 98 వికెట్లు తీసుకున్నాడు. 1968లో శ్రీ రమాకాంత్ దేశాయ్ ఒక సీజనులో 50 వికెట్లు తీసుకున్నాడు.

ఆంధ్ర మహిళల క్రికెట్ అసోసియేషన్

గుంటూరు, ఏప్రిల్ 22— ఆంధ్ర మహిళల క్రికెట్ అసోసియేషన్ అడ్‌హాక్ కమిటీ సమావేశం ఇటీవల ఇక్కడి శ్రీలక్ష్మీకాంతం ప్రిన్సిపాల్ శ్రీమతి కె. ఎస్. హేమలత అధ్యక్షతన జరిగింది.

కన్వీనర్‌గా శ్రీ కొప్పురాజు సీతారామారావు ఎన్నికయ్యారు. ఈ కమిటీలో ఇతర సభ్యుల పేరు: శ్రీమతి జె. జయలక్ష్మి.

కందుకూరులో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

కందుకూరు, ఏప్రిల్ 22— మూడు రోజులపాటు ప్రకాశం జిల్లా కందుకూరులో బాల్‌బ్యాడ్మింటన్ ఆటల పోటీలు పెద్దఎత్తున జరిగాయి.

హైదరాబాద్ ఇన్సూల్ టీమ్ విన్నర్సుగా, విజయవాడ సౌత్ ఇండియన్ అసోసియేషన్ టీమ్ రన్నర్స్‌గా వచ్చారు.

కందుకూరు క్రీడాకారుడు షేక్ హిదయతాలి ఆటలో ప్రావీణ్యత చూపినందుకు ప్రత్యేక బహుమతి శ్రీ మానుగుంట కృష్ణారెడ్డి ఇచ్చారు.

"అడ్జున" శ్రీ జె. విద్యయ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో పాల్గొన్నారు. శ్రీ జె. విద్యయ్యకు షేక్ రహంతుల్లాకు కమిటీవారి తరపున సన్మానం జరిగినది.

బైతుపల్లిలో ఆటల పోటీలు

కల్లూరు, ఏప్రిల్ 22— కల్లూరు మండలం బైతుపల్లిలో ఆంకమ్మ తిరునాళ్ళ సందర్భంగా ఆటల పోటీలు జరిగినవి. సమితి అధ్యక్షులు శ్రీ వై. రంగారెడ్డి ఆటల పోటీలను ప్రారంభించారు.

వెంకటాపురం, అడివర్లపాడు, కందుకూరు, అళ్ళారావుపేట, గండుగులపల్లి గ్రామాల జట్టు పోటీలో పాల్గొన్నాయి.

బీహార్‌లో ఉద్యోగాల కల్పనకు పథకం

శ్రీ మోహన్ ధారియా సూచన

పాట్నా, ఏప్రిల్ 22— బీహార్‌లో విద్యార్థులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించడానికి కేంద్ర ప్రణాళిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ మోహన్ ధారియా నాలుగు అంశాల పథకాన్ని సూచించారు.

ఈపథకం ప్రకారం పెద్దయుద్యోగులాలు, కూలీలకు చెందిన విద్యావంతులైన విద్యార్థులకు ముందుగా ఉద్యోగమిస్తారు.

చక్కెర ఉత్పత్తి పెంపుకు చర్యలు

రాష్ట్రాలకు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ సూచనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 22— అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో పంచదార వినియోగానికి అనుగుణంగా ఉత్పత్తిని పెంచేందుకు, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు మార్గదర్శక సూత్రాలను జారీ చేసింది.

చెరకులో చక్కెర పాలను పెంచుతూ ఉత్పత్తిని పెంచే అధునాతన శాస్త్రీయ ప్రక్రియలను వాడవలసిందని రాష్ట్రాలను కోరడం జరిగింది.

చెరకు కొనుగోలు పన్నుపై ముందరాలు గ్రాంటు చేయవలసిందని కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగింది.

పంచదార ఫ్యాక్టరీ ప్రాంతంలోని ఖండసారీ యూనిట్లను, ఫ్యాక్టరీ జోన్ పెట్టుటకు తరలించవలసిందిగా రాష్ట్రాలను కోరడం జరిగింది.

1972—73 లో చక్కెర ఉత్పత్తిని అత్యధికం చేయడానికి, అయిదవ ప్రణాళికా కాలంలో చక్కెర పరిస్థితిని మెరుగుపరచడానికి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ఈ మార్గదర్శక సూత్రాలను రాష్ట్రాలకు పంపింది.

బ్రిటిష్ పౌరస్వత్వం గల భారతీయులు లండన్ రాక

పారిస్, ఏప్రిల్ 22— ఏప్రిల్ ఎనిమిది నుంచి లండన్‌లో ప్రవేశించడానికి అనుమతి లభించక ఫ్రాన్స్‌లో నిలిచిపోయిన 25 మంది బ్రిటిష్ పౌరస్వత్వం కలిగిన భారతీయులు మొన్న లండన్‌లో ప్రవేశించడానికి అనుమతి లభించింది.

మార్చి 25న ఢిల్లీనుంచి వచ్చిన వీరిని బ్రిటన్‌నుంచి ఒక వారం రోజులలో బహిష్కరించారు.

రేపులు, వరదల సర్వేనుల నిర్వహణ నిమిత్తం స్వయం నిర్ణయాధికారం గల ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయడాన్ని గురించి మైసూరు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఏప్రిల్ 21వ తేదీన అసెంబ్లీలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ హెచ్. ఎం. చెన్నబసప్ప తెలియజేశారు.

లండన్ విమానాశ్రయంలో నవ వధువు నిర్బంధం

ఎంట్రీ సర్టిఫికెట్ లేనందువల్ల

లండన్, ఏప్రిల్ 22— పాకిస్తాన్ నుంచి వచ్చిన ఒక నవ వధువును మొన్న ఇక్కడ విమానాశ్రయంవద్ద నిర్బంధించారు. ఈమెకు ఎంట్రీ సర్టిఫికెట్ లేదు.

బ్రిటిష్ పౌరసత్వం గలిగిన యువకుని పెళ్లాడి ఈ యువతి భర్తతో కలిసి లండన్ వచ్చింది.

ఎంట్రీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే తొమ్మిది నెలలవరకు వేచివుండవలసి వస్తుందని ఆమె అధికారులతో చెప్పింది. ఈమెను తిరిగి వెనుకకు పంపిస్తున్నారు.

పసిఫిక్‌లో అణ్వస్త్ర పరీక్షల కొనసాగింపుకు ఫ్రాన్స్ నిర్ణయం

పారిస్, ఏప్రిల్ 22— పసిఫిక్ మహాసముద్రంలో అణ్వాయుధ పరీక్షలను విరమింపచేయాలన్న ఆస్ట్రేలియా సూచనలను ఫ్రాన్స్ విన్న త్రోసివుచ్చింది. వచ్చే నెలలో పరీక్షలు కొనసాగుతాయని ఫ్రాన్స్ సూచనప్రాయంగా వెల్లడించింది.

ఫ్రాన్స్ వైఖరిలో మార్పులేని పక్షంలో అంతర్జాతీయ న్యాయస్థానంలో కేసు వేయవలసి వస్తుందని ఆస్ట్రేలియా హెచ్చరించింది.

కన్నతల్లి కన్న పెంచిన ప్రేమేగొప్పదని నమ్మాను. కాళీ, విజయతీర్థులాలు వున్నా కుంగిపోయాను!

రామానాయుడు సమర్పణ
రామరాజ్యం
కె. బాబూరావు • కె. ప్రభాకర్
LAKSHMI PUBS

ఆడది మనసిస్తే పాలని విషమిచ్చినా త్రాగుతుంది. మనసు విరిగిపోతే- పాలిచ్చినా విషం కక్కుతుంది!

తాత-మనవడు
YMARAKARAMA

25-4-73 రాత్రి 9-30 గం॥కు హైదరాబాదు, విజయవాడ వివిధ భారతి నుండి నటుల మరియు ప్రేక్షకుల వ్యాఖ్యానంతో తాత - మనవడు ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

మీగానం, నా నాట్యాలకి ప్రాణం పోస్తుందని నన్ను ఏదో అంతు తెలియని లోతులకు తీసుకుపోయింది

ఏప్రిల్ 27 విడుదల

యస్.వి. భుజంగరావు సమర్పణలో
ఆర్.యస్. మూవీస్
మల్లమ్మకథ
భజన: జి. చెంచురామయ్య దర్శకత్వం: సంజీవి LAKSHMI PUBS

విజయవాడ...శేషమహల్ [A-3]
వైజాగ్.....అలంకార్
కాకినాడ.....పద్మనాభటాకీసు
N.P.జింటర్‌ప్రైజెస్ సమర్పించు
యువన్
టెక్నిమ్యాక్ కలర్ చిత్రం
యోగితాబాలి
అలీఖాన్
సుజీతకుమార్
కబీర్‌బేడి
A
ఈమె గతచరిత్ర అతిరహస్యం! అనేమిటో చూడండి!
సంగీతం: సాలిక్‌జిబి
ఈవమన్ మోటిలింగ్స్

మిగల్చండి! మిగల్చండి! మిగల్చండి!
50 పై త్రోయండి
ప్రతి 50 గ్రాముల రికరి సీసా మీద
మీ ప్రత్యేక కాఫీ—రికరి ఇన్‌స్టంట్ మీద చాల మిగులు.
ప్రతి సీసా మీద 50 పై. తగ్గింపు! త్వరపడండి!
చిక్కగా, సంపన్నంగా, సంతృప్తినిచ్చే రుచిగల మీ అభిమాన కాఫీ త్రాగి ఆనందించండి. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఎన్నిక చేసిన ఒరిస్సా జిల్లాల్లో నిల్వలున్నంతవరకే ఈ అవకాశం.
కల్తీది! అధికమైనది రికరి ఇన్‌స్టంట్
RICORY INSTANT
HI-STRENGTH
A COFFEE CHICORY BLEND
ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

ఈ విధమైన రోడ్ల మీద ప్రయాణించుట కష్టతరమైనప్పుడు...



ఫైర్‌స్టోన్ దృఢమైన టైర్
ఎన్నిక చేసుకునేందుకు మీరు చాలా సంతోషిస్తారు
మూడింతల దృఢమైన నిర్మాణం, చాల ఎక్కువ మైళ్ళ నడక.
అత్యంత సురక్షితం మరియు ఆదరపడ దగ్గది.
మీ సమీపమున గల ఫైర్‌స్టోన్ డీలరును నేడే చూడండి.

సిఫారసు చేయబడిన ఫైర్‌స్టోన్ ప్యాసెంజర్ కారు టైర్ చిల్లర ధరలు.

అంబాసడర్ 5.90-15 రెబుపు నబుపు 6 ఏఆర్-రూ. 178.06, 5.90-15 నబుపు 6 ఏఆర్-రూ. 158.12 ఆటారినో టాక్సీ స్పెషల్ 5.90-15 నబుపు 6 ఏఆర్-రూ. 178.98 ఫియట్ 5.20-14 రెబుపు నబుపు 6 ఏఆర్-రూ. 152.62 స్టాండర్డ్ 5.60-13 రెబుపు నబుపు 6 ఏఆర్-రూ. 167.47; 5.20-13 రెబుపు నబుపు 6 ఏఆర్-రూ. 162.77 విల్లిస్ జీప్ 6.00-16 తుబులెస్ 6 ఏఆర్-రూ. 225.00 (వేల్పులూ మరియు స్థానిక పన్నులు అదనం)	

విశ్రాంతి పొందండి! చార్మినార్ త్రాగండి.
CHARMINAR
THE VAZIR SULTAN TOBACCO CO. LTD. HYDERABAD
అచ్చమైన మేలిరకం పొగాకుల పరిమళము కమ్మదనం అనుభవించండి.
43 పైసలకు 10
ఐఎస్‌టి తయారీ
భారత దేశపు అత్యధికంగా అమ్ముడుబోయే సిగరెట్!

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor: Narla Venkateswara Rao